11.02_Thur-Tharanam 1-8.qxd 2/10/2024 7:42 PM Page 1




www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025
RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**ఆదివారం** ఫిబ్రవరి 11,2024
శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుమాఘ మాసం - శుక్ల పక్షంతిథి:విదియ రా1.03 వరకువారం:ఆదివారం (భానువాసరే) నక్షత్రం:శతభిషం రా9.21 వరకు యోగం:పరిఘము మ2.00 వరకు కరణం:బాలువ మ3.22 వరకు తదుపరి కౌలువ రా1.03 వరకువర్జ్యం:ఉ.శే.వ.7.12వరకు మరల తె3.18 - 4.47దుర్ముహూర్తము:సా4.24 - .09అమృతకాలం:మ2.39 - 4.08రాహుకాలం:సా4.30 - 6.00 యమగండ/కేతుకాలం:మ12.00 - 1.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 139 వైఎస్ఆర్/కడప ఆదివారం 11 ఫిబ్రవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 139 YSR/KADAPA Sunday, 11 February 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## మూడో దఫా ప్రభుత్వంలో ఇంతకుమించి భారీ నిర్ణయాలు



దిల్లీ: ఫిబ్రవరి 10 (తరణం బ్యూరో)కేంద్రంలో తన నేతృత్వంలో ఏర్పడబోయే మూడో దఫా ప్రభుత్వానికి పూర్తిస్థాయి మార్గసూచీ తయారీని ఇప్పటికే ప్రారంభించినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. 20-30 రోజుల్లో దీనికి తుది రూపం వస్తుందన్నారు. 15 మంది లక్షల మందికి పైగా దీనికి సూచనలు ఇచ్చారని తెలిపారు. నవ్య భారత కార్యాచరణ భారీ వేగంతో జరుగుతుందని భరోసా వ్యక్తం చేశారు. టైమ్స్ గ్రూప్‌నకు చెందిన 'ఈటీ నౌ గ్లోబల్ బిజినెస్ సమిట్'లో శుక్రవారం ప్రసంగిస్తూ ప్రధాని మోదీ ఈ విషయాలను పేర్కొన్నారు. దేశాభివృద్ధికి సరికొత్త వేగాన్ని అందించేందుకు, పేదరిక నిర్మూలనకు వినూత్న పథకాల అమలును చేపట్టినట్లు చెప్పారు. పదేళ్ల యూపీఏ హయాంతో పోల్చితే తన నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ పాలన పూర్తిస్థాయిలో రూపాంతరం చెందడమే కాకుండా వేగాన్నీ పుంజుకుందన్నారు. మూడో దఫా ప్రభుత్వంలో ఇంతకు మించిన వేగం, భారీ నిర్ణయాలుంటాయని స్పష్టం చేశారు. దీనికి అవసరమైన సంపూర్ణ మార్గసూచీని రూపొందిస్తున్నామని తెలిపారు. ఇది మోదీ గ్యారెంటీ అని తెలుపగా సభికులు కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.శ్వేత పత్రంపై..యూపీఏ పాలనపై శ్వేత పత్రాన్ని పదేళ్ల తర్వాత తీసుకురావడానికి గల కారణాన్ని ప్రధాని మోదీ వివరించారు. 2014లో తాను అధికారాన్ని చేపట్టేనాటికి దేశ భద్రతతో పాటు అర్థిక వ్యవస్థ నిర్వహణ, పాలన తదితరాలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని తెలిపారు. తాను ప్రధాని పదవిని చేపట్టిన వెంటనే శ్వేత పత్రాన్ని తీసుకువచ్చి ఉంటే....దేశ శక్తిసామర్థ్యాలపై ప్రజల విశ్వాసాన్ని అది దెబ్బతీసేదని తెలిపారు. అందుకే రాజకీయ ప్రయోజనాలను కాకుండా దేశప్రయోజనాలకు ప్రాధాన్యమిస్తూ శ్వేత పత్రాన్ని ఇప్పుడు విడుదల చేసినట్లు వెల్లడించారు. దేశం తీవ్ర పరిణామాలను చవిచూడకుండా తమ ప్రభుత్వం కాపాడిందన్నారు. దేశ శక్తిసామర్థ్యాలపై ఇప్పుడున్నంత సానుకూల వాతావరణం, విశ్వాసం గతంలో లేదని విస్పష్టం చేశారు. పేదరిక నిర్మూలన అంటూ గత ప్రభుత్వాలు ఏడు దశాబ్దాల పాటు నినాదాలకే పరిమితమయ్యాయని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చిందని తెలిపారు.

## మాజీ ప్రధాని పీవీకి భారత రత్న.. సీఎం జగన్ హర్షం



తాడేపల్లి: ఫిబ్రవరి 10 (తరణం బ్యూరో) మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. "పీవీ నరసింహారావు రాజనీతిజ్ఞుడు, ఉన్నత రాజకీయ, నైతిక విలువలు కలిగిన పండితుడు.ఆయనకు అత్యున్నత పౌర పురస్కారాన్ని ప్రకటించటం తెలుగు ప్రజలందరికీ గౌరవం. రైతుల కోసం పాటుపడిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, హరిత విప్లవ పితామహుడు వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు కూడా భారతరత్న ప్రదానం చేయడం యావత్ జాతి గర్వించదగ్గ విషయం" అని సీఎం జగన్ పేర్కొన్నారు.మాజీ ప్రధానమంత్రి దివంగత పీవీ నరసింహారావుకు భారతరత్న వరించింది. కేంద్ర ప్రభుత్వం పీవీకి భారతరత్నను శుక్రవారం ప్రకటించింది. పీవీతో పాటు మాజీ ప్రధాని చౌదరీ చరణ్ సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు కేంద్ర ప్రభుత్వం భారత తర్న ప్రకటించిన విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ట్వీటర్ వేదికగా వెల్లడించారు.

వరంగల్ జిల్లా నర్సింపేట (మ) లక్నేపల్లిలో 1921 జూన్ 28న జన్మించిన పీవీ నరసింహారావు 1991లో భారత ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడయ్యాయడు. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించడంలో పీవీ కీలక పాత్ర పోషించారు. బహు భాషా కోవిదుడిగానూ పీవీ నరసింహారావుకు గుర్తింపు ఉంది. కాంగ్రెస్ ను కష్టకాలంలో ఆదుకున్న పీవీని ఆ తర్వాత కాంగ్రెస్ పట్టించుకోలేదన్న విమర్శలున్నాయి.

## ఏపీలో పొత్తులపై ఇప్పుడేమీ మాట్లాడలేం: అమిత్ షా



ఢిల్లీ: ఫిబ్రవరి 10 (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీతో పొత్తు కోసం తెగ వెంపర్లాడుతున్న టీడీపీకి ఏం జరుగుతుందో అన్న భయంలో కొనసాగుతూనే ఉంది. ఢిల్లీ నుంచి ఏం కబురు వస్తుందితమతో పొత్తుకు కమలనాథులు ఒప్పుకుంటారా? లేక తిరస్కరిస్తారా అన్న డోలాయమానంలో కొట్టుమిట్టాడుతున్నాడు చంద్రబాబు. ఈ లోగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నర్మగర్భంగా చేసిన కొన్ని వ్యాఖ్యలు టిడిపిలో గుబులు రేపుతున్నాయి.అమిత్‌షా ఏమన్నాడు?శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ రాజకీయాలు, వేర్వేరు రాష్ట్రాల్లో పొత్తుల గురించి మీడియాతో మాట్లాడారు. ఉత్తరాదిన మెజార్టీ రాష్ట్రాల్లో ఒంటరిగా పోటీ చేయనున్న బీజేపీ.. దక్షిణాదిన మాత్రం నమ్మదగ్గ, విశ్వసనీయమైన మిత్రుల కోసం చూస్తోంది. దీనికి సంబంధించి మాట్లాడిన అమిత్‌షా.. ఇప్పటికిప్పుడు ఏపీలో పొత్తులపై ఏమీ మాట్లాడలేమన్నారు. ఇది ఓ రకంగా చంద్రబాబు %ు% కోకు నిరాశ కలిగించేదే. సుదీర్ఘంగా వెయిట్ చేసి ఢిల్లీలో అమిత్‌షాను కలిసిన చంద్రబాబు.. వీలైనంత వేగంగా పొత్తుల ప్రక్రియ కొనసాగించాలన్న ఆత్రుతలో ఉన్నాడు. అయితే అమిత్‌షా మాత్రం అంత వేగిరపాటు ఎందుకన్నట్టుగా సంకేతాలిస్తున్నారు.బాబు.. చేసిన పనులు మరిచిపోయావా?ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, అధికార పక్షం వైఎస్సార్‌సిపిని ఎదుర్కొనేందుకు ఏమాత్రం ధైర్యం లేదని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకు కూడా తెలుసు. అందుకే పొత్తుల కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్నాడు. మూడు రోజుల క్రితం ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలను కూడా కలిశాడు. పొత్తు అవశ్యకమని, పవన్‌తో పొత్తు పెట్టుకున్నా.. అంత ప్రయోజనం లేదని, ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రం నుంచి తమకు సహాయ సహకారాలు కావాలని అమిత్‌షాను కోరాడు చంద్రబాబు.నిజానికి చంద్రబాబు 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నికలంటే పొత్తులనే వరకు వచ్చాడు. ఒంటరిగా పోటీ చేయలేక పక్కబలంతో తన ప్రయోజనాలు నెరవేర్చుకోవడంలో చంద్రబాబు దిట్ట అంటారు తెలుగు తమ్ముళ్లు. అంతెందుకు 2018 తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను కలిసి పొత్తు పెట్టుకున్న చంద్రబాబు.. అది దేశం కోసం పెట్టుకున్న పొత్తుగా అభివర్ణించాడు. దేశమంతా తిరిగి బీజేపీకి వ్యతిరేకంగా ఉద్యమం నడిపాడు. ఢిల్లీలో ధర్నాలు చేసి మోదీపై వ్యక్తిగత విమర్శలు చేశాడు. అమిత్‌షా తిరుమలకు వస్తే చెప్పులు వేయించిన ఘనత కూడా చంద్రబాబుదే. అదే చంద్రబాబు.. ఇప్పుడు మళ్లీ బీజేపీ పొత్తు కోసం వెంపర్లాడుతుండడం విచిత్రమైన విషయమే.చంద్రబాబు విషయంలో బీజేపీ కాస్తా ఊగిసలాడుతోంది. ఎందుకనో చంద్రబాబును కమలనాథులు విశ్వసనీయమైన మిత్రుడిగా పరిగణించడం లేదు. ఏ ఎండకా గొడుగు పట్టడంలో సిద్ధహస్తుడైన చంద్రబాబును నమ్ముకుంటే.. ఎప్పటికీ ఇక్కడ ఎదగలేమన్న నిశ్చితాభిప్రాయంలో ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్ఫెక్ట్ లీడర్: కేఏ పాల్



హైదరాబాద్: ఫిబ్రవరి 10 (తరణం బ్యూరో) సీఎం రేవంత్ రెడ్డి పర్ఫెక్ట్ లీడర్ అని ప్రజాశాంతి పార్టీ నేత కేఏ పాల్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు అయిపోగానే సీఎం రేవంత్ రెడ్డి తాను విదేశీ పర్యటనలకు వెళ్ళాలనుకుంటున్నట్లు చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించనున్నామని వెల్లడించారు. ఈ మేరకు అసెంబ్లీ ఆవరణలో కేఏ పాల్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసేందుకు అసెంబ్లీకి వచ్చినట్లు తెలిపారు. అదానీ, అంబానీకి 25 లక్షల కోట్ల రూపాయిలు మాఫీ చేశారని కేఏ పాల్ ఆరోపించారు. గత 10 ఏండ్లలో 12 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆర్థిక బడ్జెట్ ను చక్కదిద్దాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి మంచి చేస్తున్నాడని అన్నారు.

## తమిళ జాలర్లపై దాడులు.. ప్రధానికి స్టాలిన్ లేఖ




చెన్నై: ఫిబ్రవరి 10 (తరణం బ్యూరో)భారత్, శ్రీలంక మధ్య కొన్నేళ్లుగా మత్స్యకారుల అంశం సమస్యగా మారింది. ఇటీవల భారత మత్స్యకారులను శ్రీలంక నేవీ అరెస్టు చేయడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పందించారు.జాలర్లపై గుర్తు తెలియని వ్యక్తులు దాడులకు పాల్పడుతుండంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రధాని నరేంద్ర మోదీ (%ాపీ వీశీఱ%)కి లేఖ రాశారు. మత్స్యకారులను విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం దౌత్యపరమైన చర్చలను వేగవంతం చేయాలని కోరారు.''శ్రీలంక అధికారులు తమిళ జాలర్లను అరెస్టు చేయడం.. వారి పడవలను సీజ్ చేయడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని తరాలుగా చేపల వేటకు ఈ జలాలను ఉపయోగిస్తున్నారు. దాడుల కారణంగా వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మత్స్యకారులు సహా అధికారులు స్వాధీనం చేసుకున్న బోట్లను విడిపించేలా శ్రీలంకతో దౌత్యపరంగా చర్చించాలి. స్వాధీనం చేసుకున్న పడవలను అక్కడి ప్రభుత్వం జాతీయం చేయడం వల్ల వాటిని వెనక్కి తెచ్చుకునేందుకు వీలు పడడం లేదు. దీంతో జాలర్ల కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర నష్టపోతున్నాయి" అని స్టాలిన్ తన లేఖలో పేర్కొన్నారు.'ఆర్యన్‌ఖాన్ కేసు'లో లంచం ఆరోపణలు.. సమీర్ వాంఖడేపై ఈడీ కేసు గతేడాది శ్రీలంక అధికారులు 243 అరెస్టు చేశారని.. 37 పడవలను స్వాధీనం చేసున్నారని స్టాలిన్ గుర్తు చేశారు. ఇటీవల 12 పడవలు సహా 88 మందిని అదుపులోకి తీసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఖ్య పెరుగుతుండడాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వారందరినీ విడిపించేందుకు చర్యలను ముమ్మరం చేయాలని ప్రధానిని కోరారు.

## మా ఇద్దరిలో ఒకరికి అధ్యక్షపీఠం: నిక్కీ హేలీ

### రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిని నిక్కీ హేలీ వ్యాఖ్య



వాషింగ్టన్: ఫిబ్రవరి 10 (తరణం బ్యూరో) 2024లో అమెరికా అధ్యక్ష పీఠాన్ని మొట్టమొదటిసారిగా మహిళ అధిరోహించనున్నారని ఐరాస మాజీ రాయబారి నిక్కీ హేలీ జోస్యం చెప్పారు.ఆ అవకాశం ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌కు లేదా తమ ఇద్దరిలో ఎవరో ఒకరికి దక్కనుందని ఆమె చెప్పారు.తాజాగా ఫాక్స్ న్యూస్‌తో నిక్కీ హేలీ ఈ వ్యాఖ్యలు చేశారు. మాజీ అధ్యక్షుడు ట్రంప్ వరుసగా విజయాలు సాధిస్తున్నప్పటికీ ఎన్నికల బరిలో కొనసాగుతానన్నారు. 24న జరిగే సౌత్ కరోలినా ప్రైమరీపైనే తన దృష్టంతా ఉందని నిక్కీ హేలీ చెప్పారు. రిపబ్లికన్ పార్టీ తరఫున డొనాల్డ్ ట్రంప్‌తోపాటు అధ్యక్ష బరిలో నిలిచిన ఆ పార్టీకి చెందిన ఏకైక అభ్యర్థి నిక్కీ హేలీ కావడం గమనార్హం.

## ఆరు గ్యారంటీలకు పెద్దపీట.. రూ.2,75,891 కోట్లతో తెలంగాణ బడ్జెట్

హైదరాబాద్: ఫిబ్రవరి 10 (తరణం బ్యూరో) తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను అసెంబ్లీలో మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు.రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.29,669 కోట్ల మూలధన వ్యయంతో కొత్త ప్రభుత్వ తొలి పద్దును ప్రతిపాదించారు. మార్పు కోరుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను సాధించుకున్నారని.. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే స్ఫూర్తితో బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు వివరించారు. గత ప్రభుత్వ పథకాలు గొప్ప.. అమలుకు దిబ్బ అన్నట్లుగా ఉండేవన్నారు. గత పాలకుల నిర్వాకంతో ధనిక రాష్ట్రం ఆర్థిక కష్టాల పాలైందని చెప్పారు. గత ప్రభుత్వ అప్పులను అధిగమించి అభివృద్ధిలో సంతులిత వృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తామని వెల్లడించారు.బడ్జెట్ కేటాయింపులు ఇలా..ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లువ్యవసాయానికి రూ.19.746 కోట్లుఐటీ శాఖకు రూ.774 కోట్లుపురపాలక శాఖకు రూ.11,692 కోట్లువిద్యా రంగానికి రూ.21,389 కోట్లుమూసీ ప్రాజెక్టుకు రూ.1,000 కోట్లువైద్య రంగానికి రూ.11,500 కోట్లుఎస్సీ సంక్షేమ శాఖకు రూ.21,874 కోట్లుగృహ నిర్మాణ రంగానికి రూ.7,740 కోట్లుమైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2,262 కోట్లుఆర్థిక మంత్రి ప్రసంగంలోని మరిన్ని ముఖ్యాంశాలుత్వరలో 15 వేల మంది కానిస్టేబుళ్ల నియామకం పూర్తి చేస్తాం.త్వరలో మెగా డీఎస్సీ నిర్వహిస్తాం.టీఎస్‌పీఎస్సీ నిర్వహణ, అదనపు సిబ్బంది నియామకానికి రూ.40 కోట్లుగిగ్ వర్కర్ల సంక్షేమానికి సామాజిక భద్రత స్కీమ్ కింద రూ.5 లక్షల ప్రమాద బీమా.

11.02_Thur-Tharanam 1-8.qxd 2/10/2024 7:42 PM Page 2



# శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరలను దర్శించుకున్న నాగ జగదీష్



(అనకాపల్లి.ఫిబ్రవరి10, తరణం ప్రతినిధి)కసింకోట గ్రామంలో శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారి పండగ మహోత్సవ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు శనివారం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం కమిటీ వారు నాగ జగదీష్ కు శాలువాతో సత్కరించి శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెంటకోట రాము వేగి గోపికృష్ణ వేగి వెంకటరావు వేగి దొరబాబు కాండ్రేగుల సతీష్ బొడ్డేడ బాలాజీ వేగి రామకోటేశ్వరరావు వేగి సాయి తదితరులు పాల్గొన్నారు.

# డా.హిమశేఖర్ స్కూల్ ఆధ్వర్యంలో ఉచిత సామూహిక అక్షరాబ్యాసం



(అనకాపల్లి.ఫిబ్రవరి10, తరణం ప్రతినిధి)స్థానిక గవరపాలెం శంకర్ కొలనీలో గల డా.హిమశేఖర్ స్కూల్ ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా ఈ నెల 14వ తేదీన బుధవారం చిన్నారులకు సామూహిక అక్షరాబ్యాసం నిర్వహించడం జరుగుతుంది అని,స్కూల్ కావాల్సిన సామాగ్రి యాజమాన్యం ఇస్తుందని ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి.సురేష్ ఒక ప్రకటనలో తెలియజేసారు.

# నగదు నగలు స్వాధీనం

### ముద్దాయి అరెస్ట్
### బద్వేలు అర్బన్ సీఐ యుగంధర్



బద్వేలు ఫిబ్రవరి 10 తరణం ప్రతినిధిబద్వేల్ లో ఒక ముద్దాయిని అరెస్టు చేసి అతని వద్ద నుండి నగలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సీఐ యుగంధర్ శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు బద్వేలు మున్సిపాలిటీ గుంతపల్లి గ్రామానికి చెందిన గాలిపోతు రవిని అరెస్టు చేసి అతని వద్ద 11 గ్రాముల బంగారు నగలు2.40 లక్షల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు రెండు రోజుల క్రితం బద్వేల్ లో జరిగిన దొంగతనానికి సంబంధించి రవిని అరెస్టు చేయడం జరిగిందన్నారు గతంలో జరిగిన దొంగతనం కేసులో కూడా రవి ముద్దాయిగా ఉన్నట్లు తెలిపారు విలేకర్ల సమావేశంలో ఎస్సై సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు కాగా సీఐ ఎస్సై పోలీస్ సిబ్బందిని మైదుకూరు డి.ఎస్.పి వంశీధర్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు

# శ్రీ లక్ష్మీ తిరుమలేశ్వర స్వామి వారి వార్షికోత్సవానికి సాయినాథ్ శర్మను ఆహ్వానించిన మొయిళ్ళ చెరువు గ్రామ ప్రజలు.



కమలాపురం, ఫిబ్రవరి 10(త రణం విలేఖరి)కమలాపురం నియోజకవర్గం వీరపునాయన పల్లె మండలం మొయిళ్ళ చెరువు గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ తిరు మల్లేశ్వర స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవము ఫిబ్రవరి 13 నుండి14 జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సాయినాథ్ శర్మను శ్రీ లక్ష్మీ తిరుమలేశ్వర స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొనాలని మొయిళ్ళ చెరువు గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీరామ్ రెడ్డి రామకృష్ణారెడ్డి, గంగిరెడ్డి, శివ నాగమణి రెడ్డి, గణపతి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తిరుమల్ రెడ్డి , దివాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామ కాశిరెడ్డి ఆహ్వానించారు.

# గొర్లెధర్మవరంలో ఎస్ ఎస్ ఎఫ్ సభ్యత్వ నమోదు



(అనకాపల్లి.ఫిబ్రవరి10, తరణం ప్రతినిధి)సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం అందరూ బాధ్యతగా తీసుకోవాలని , ధర్మ పరిరక్షణ అందరి బాధ్యతని "సమరసతా సేవా ఫౌండేషన్ "యలమంచిలి ఖండ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు,గొర్లె ధర్మవరంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో దేవాలయం కేంద్రంగా వారం వారం భజన ,ఏకాదశి నగర సంకీర్తన, ప్రతి పౌర్ణమికి సామూహిక హారతి, జరుగుతూ ఉండాలని , కుటుంబ సమేతంగా దేవాలయాలకు వెళ్ళి భగవంతుని దర్శించుకోవాలని,తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ మరింతమందిని సభ్యులుగా చేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, మండపాక లక్ష్మణరావు, గొర్లె సత్తిబాబు, గొర్లె అర్జున, గొర్లె సంజీవ్, పూడి గణేష్, గొర్లె కుమారి, తేటకాల రాము, గొర్లె వెంకటి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# దామరమడుగులో క్షుద్ర పూజల కలకలం.

### భయందోలనలో గ్రామస్తులు.



నెల్లూరు ఫిబ్రవరి 10(తరణం బ్యూరో)నెల్లూరు జిల్లాలో రోజురోజుకు క్షుద్ర పూజలు ఎక్కువ అవుతున్నాయి. అమావాస్య వచ్చిందంటే చాలు ఏదో ఒక చోట క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి వివరలోకెళ్తే. బుచ్చిరెడ్డిపాలెం మండలం దామర మడుగు పల్లి పాలెం గ్రామంలో లో వరుస క్రమంలో క్షుద్ర పూజలు జరుగుతున్నాయి. గతంలో కూడా ఇదే దామరమడుగు పల్లిపాళెం వరుసుగా క్షుద్ర పూజలు జరిగాయి. అప్పట్లో ఆ సంఘటన ప్రజలను భయందోనకు గురిచేసింది. ఇలా క్షుద్ర పూజలు చేస్తే ఎవరినైనా వశ పరుచుకోవచ్చన్ని లేదా ఆస్తులు కాచేయొచ్చని ఇలాంటి చర్యలు కు పాల్పడుతున్నారు. తాజాగా ఈరోజు అదే దామరమడుగు పాలెం లో భయంకరమైన బొమ్మ వేసి పసుపు కుంకుమతో పూజలు చేసిన ఘటన చోటుచేసుకుంది. ఉదయం పెన్నా తీరం కు వెళ్లిన గ్రామస్తులు ఈ బొమ్మను గమనించి భయంతోలనకు గురయ్యారు. ఇలా క్షుద్ర పూజలు అని, భాణామతి అని ప్రజలను భయంతో గురి చేస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పట్టణ ఆరోగ్య కేంద్రాలు వందశాతం లక్ష్యాలు సాధించాలి.డి.పి.ఎమ్.ఓ..డాక్టర్ రియాజ్బేగ్



రాయచోటి ఫిబ్రవరి10 తరణం ప్రతినిధి పట్టణ ఆరోగ్య కేంద్రాలు వందశాతం లక్ష్యాలు సాధించాలని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (డి.పి.ఎమ్.ఓ. ఎన్. హెచ్.ఎమ్)డాక్టర్ రియాజ్ బేగ్ అన్నారు.శనివారం డాక్టర్ రియాజ్ బేగ్ రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రము ఎస్.ఎన్. కాలనీ ని డి.ఎన్. ఎమ్.ఓ. డాక్టర్ విష్ణు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈసందర్భంగా డాక్టర్ రియాజ్ బేగ్ మాట్లాడుతూ యూ.పి.హెచ్.సి లలో రోజువారీ ఓ. పి.సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ప్రతీ రోజు టెలి మెడిసిన్ సేవలు అందించాలని, అర్బన్ లో వ్యాధి నిరోధక టీకాల ప్రగతి చాలా తక్కువగా జరుగుచున్నదని ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసుకుని లక్ష్యాలు అధిగమించాలని ఆదేశించడమైనది. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీలు ఉన్నాయని ప్రతీ నెలా సమావేశాలు నిర్వహించి జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతీ శుక్రవారం ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని వివరాలు ఆప్ లో ఏ. ఎన్. ఎమ్ అప్డేట్ చేయాలని తెలిపారు. ప్రస్తుతం ఎండలు పెరుగుతున్న దరిమిలా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. వచ్చే నెల మార్చి 3వ తేదీన నిర్వహించే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎస్. ఎన్. కాలనీ వైద్యులు ,డి.ఈ.ఓ ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి ఎనిమిదవ వార్షికోత్సవం



(అనకాపల్లి.ఫిబ్రవరి10, తరణం ప్రతినిధి) స్థానిక విజయరామరాజుపేట గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచి భక్తుల అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొని అమ్మవారి కృపకు పాత్రులగుతున్నారు,ఉత్సవ విగ్రహానికి పంచామృతంతో అభిషేకములు జరిగినవి మూడు గంటలకు సుమారు 2000 మంది మహిళలతో అత్యంత ఘనంగా అమ్మవారి సారె ఊరేగింపు కార్యక్రమం జరిగినది,ఈ కార్యక్రమం మడిమాంబ అమ్మవారి దేవాలయం నుంచి ప్రారంభమై కృష్ణ మందిరం మార్గము నుండి ముందుకి వెళ్తూ కరణం వారి వీధి మీదుగా గాంధీనగర్ వీధుల నుండి మెయిన్ రోడ్ మీదుగా లక్ష్మీ గణపతి దేవాలయం ముందు నుంచి విజయ వినాయక దేవాలయం మీదుగా రామాలయం, బాలగణపతి,దేవాలయం గౌరీ పరమేశ్వరి దేవాలయం, మీదుగా కృష్ణ మందిరం ఎడమ వైపు నుంచి దాసుడు మామ్మ చెట్టు రెల్లివీధి గణపతి దేవాలయం మీదుగా మరొక గ్రామ దేవత దుర్గాలమ్మ దేవాలయం మీదుగా అమ్మవారి దేవాలయం వద్దకు భక్తులు వేల సంఖ్యలో చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రసాదం తీసుకొని బంధువులకు చుట్టాలకు ప్రసాదం పంచుకొని ఆనందంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు,అనంతరం మరిడిమాంబ అమ్మవారి దేవాలయం అధ్యక్షులు ఆళ్ల శివరాం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పలకా రాము, ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు కోశాధికారి పిట్ల బుడ్డీశ్వరరావు, పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అత్యంత వైభవముగా జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ పెద్దలు విజయరామరాజుపేట పెద్దలు యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యం

### ఎమ్మెల్యే ,జడ్పీ చైర్మన్



రాజంపేట .ఫిబ్రవరి.10 (తరణం ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యమని రాజంపేట శాసనసభ్యులు మెడా వెంకట మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి అన్నారు. శనివారం రాజంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన వై.యస్.ఆర్ ఆసరా నాలుగవ విడత కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేనప్పటికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వై.యస్.ఆర్ఆసరా నాలుగవ విడత మొత్తంను 7.98 లక్షల మహిళా సంఘాలలోని 78.94 లక్షల అక్కచెల్లెమ్మలకు లబ్ది చేకూరేలా రూ.6,419.89 కోట్లు నేరుగా మన మహిళా సంఘాల పొదుపు ఖాతాలలో జనవరి 23వ తేది నుంచి ఫిబ్రవరి 05 వ తేది వరకు జమచేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడు ఇస్తున్న నాలుగవ విడత వై.యస్.ఆర్ ఆసరా మొత్తం ను కలుపుకొని మొత్తంగా నాలుగు విడతలలో రూ.25,571 కోట్లు 78.94 లక్షల అక్క చెల్లెమ్మ లకు లబ్ది చేకూర్చడం జరుగుతుందన్నారు.రాజంపేట మున్సిపల్ పరిధిలో ఉన్న అక్క చెల్లెమ్మలకు సంఖ్య 4276 ,2023-24 మంజూరైన మొత్తం 17.11 కోట్లు అక్క, చెల్లెమ్మలకు అందే ఈ మొత్తమును, వారు ఎలా ఉపయోగించుకుంటారన్న అంశం మీద ఎలాంటి షరతులు లేవన్నారు. వారి జీవితాల్లో మరిన్ని కాంతులు తీసుకు రావాలని, వారి కుటుంబానికి సుస్థిరమైన ఆదాయం రావాలని, వారు సృష్టించుకునే వ్యాపార మరియు జీవనోపాధి అవకాశాలకు ఈ డబ్బును ఉపయోగించుకుని వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ లక్షాధికారులు కావాలనే మంచి ఆలోచనతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నాము అని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో మనమందరం కలిసి మన రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మరొకసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు జేసిఎస్ కన్వీనర్లు, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

11.02_Thur-Tharanam 1-8.qxd 2/10/2024 7:42 PM Page 3



# ఉపాధ్యాయులు మెచ్చిన ఉత్తమ అధికారి

## మార్తాల వెంకట కృష్ణారెడ్డి





రాయచోటి ఫిబ్రవరి10 తరణం ప్రతినిధి పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ ఏపీ మోడల్ స్కూల్, సీబీఎస్ఈ జాయింట్ డైరెక్టర్ గా వెళుతున్న మార్తాల వెంకట కృష్ణారెడ్డిని వివిధ సంఘాల ఉపాధ్యాయ బృందం తోపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ శనివారం ఉదయం కడపలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. దాదాపు ఐదు సంవత్సరాల పాటు ఆర్జేడిగా విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విశేష కృషి చేశారని ఈ సందర్భంగా వారు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యా క్షేత్రంలోని అధికారులందరికీ మార్గ నిర్దేశం చేయడంలో ఆయనకు సాటి మరొకరు లేరన్నారు. వృత్తి నందు క్రమశిక్షణ, పారదర్శకత, నిబద్ధతతో పనిచేసిన వ్యక్తిత్వం ఆయనదన్నారు. ఈ సందర్భంగా మార్థాల వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ తన వృత్తి నిర్వహణలో సహకరించిన విద్యాశాఖ అధికారులతో పాటు అన్ని విభాగాల అధికారులకు,ఉపాధ్యాయులకు, సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు, ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, వేణుగోపాలరావు, అనంతపురం జిల్లా వైఎస్ఆర్పిపి నాయకులు ఓబుళపతి, కడప వైఎస్ఆర్టిఎఫ్ నాయకులు ప్రసాద్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రేఖ, స్కౌట్ అధికారులు వెంకటసుబ్బయ్య, శంకర్ రెడ్డి, బాలసుందరం, లక్ష్మీకర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్వం లేని వ్యక్తి ఉన్నతమైన వాడు

## - జామియా నూరుల్లా ట్రస్ట్ అధినేత క్వారీ అబ్దుల్ సుబహాన్





ఒంటిమిట్ట ఫిబ్రవరి 10 తరణం విలేఖరి తనను తాను తక్కువగా భావించి జీవితాన్ని గడపాలని జామియా నూరుల్లా ట్రస్ట్ అధినేత క్వారీ అబ్దుల్ సుబహాన్ అన్నారు. మండల కేంద్రమైన ఒంటిమిట్ట మలగాటపల్లి క్రాస్ వద్ద ఉన్న నూరాబాద్ లోని మదరసాలో కుల మతాలకు అతీతంగా పేదలకు పెన్షన్ల పంపిణీ శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇస్లాం మతంలో కులాలు లేవని, గర్వం లేని వ్యక్తిని భగవంతుడు దీవిస్తాడని అన్నారు. దైవము అనుగ్రహతో, సోదరులు స్నేహితుల సహకారంతో ప్రతినెలా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. జనవరి 27, 28 తేదీలలో నగరసాలో ధర్మ సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. పదివేల మంది హాజరయ్యారని అన్నారు. ధర్మసందేశాల నిర్వహించడం ప్రధాన ఉద్దేశ్యము ప్రతి ఒక్కరూ తమకు తోచిన స్థాయిలో దాన గుణం అలపరుచుకోవాలని అన్నారు. కురాన్ లో సర్వ మతాల కన్నా ఇస్లాం మతం ఉన్నతమైనదని తెలిపారన్నారు. మహమ్మద్ ప్రవక్త ఉన్నతమైన గుణ గుణాలు కలవాలని, తమ జీవితము 10 మందికి ఆకర్షప్రాయంగా తీర్చిదిద్దారని అన్నారు. ఇప్పటికే ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లోనే జీవితాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎవరైతే కడుపునిండా తింటారో, పొరుగువాడు పస్తులున్నాడో వాడు విశ్వాసి కాదని, ముసలమాన్ కాదని అన్నారు. తాను తింటూ కడుపు నింపుకోవడమే కాదని పదిమందికి పంచిపెట్టే గుణాన్ని ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని అన్నారు. తాను ఏ విధంగా జీవితాన్ని గడపాలని అనుకుంటున్నాడో, ఎదుటివాడు కూడా అదే విధంగా ఉండాలని కోరుకునే వాడే ముసలమాన్ అన్నారు. ఇస్లాం మతంలో గర్వము అనేటువంటి మాట లేదు. గర్వము అనేది చాలా చెడ్డ గుణం. గర్వం ఉన్నవాడు అసలు మనసే కాదని అన్నారు. ఎవడైతే నేనే గొప్ప, నా యొక్క పని గొప్ప అని భావించుకుంటున్నాడో వాడు దేవుని యొక్క దృష్టిలో దిగజారిపోయిన వాడని అర్థం అన్నారు. ఎవడైతే నేను అనేటువంటి గర్వం ఉండదు వాడు అల్లా ఎదుట అవమానించబడతాడని అన్నారు. ఎవరైతే తనను తాను తక్కువగా భావించుకుంటూ ఉంటాడో, వినయ విధేయతలతో మెలుగుతాడో వాడి యొక్క స్థితిని అల్లా పెంచుతాడని సూచించారు. ఒకరి మీద ఒకరికి ఆధిపత్యం లేని ధర్మం కలది ఇస్లాం అన్నారు. పురుషులు స్త్రీలు, మంచి చెడు అన్న తాతమ్యాలు మాత్రమే కలవని అన్నారు. ఇతరుల యొక్క జీవితాన్ని తన జీవితం గా భావించి జీవితాన్ని గడిపే వాడే, పదిమందికి సహాయ సహకారాలు అందించే వాడే ఉన్నతమైన వాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మౌజములు, ఇమాములు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన కత్తి మంజునాథ్.

## రానున్న ఎన్నికల్లో వైసిపి ని గెలిపించాలని మంత్రి సూచన.



మదనపల్లె ఫిబ్రవరి 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : మదనపల్లె రూరల్ మండలం రామాచార్ల పల్లిలో వైసిపి ని బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర విద్యుత్, అటవీ, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించారు. పుంగనూరు అబ్జర్వర్, మదనపల్లె మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జింక వెంకట చలపతితో కలిసి స్థానిక యువ నాయకుడు కత్తి మంజునాథ్ శుక్రవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా మదనపల్లె రూరల్ మండలంలో కత్తి మంజునాథ్ వైసిపిలో క్రియా శీలకంగా వ్యవహరించటం జరుగు తోందని జింక వెంకట చలపతి మంజునాథ్ సేవలను మంత్రికి వివరించడం జరిగింది. గత రెండు దశాబ్దాలుగా కత్తి మంజునాథ్ ప్రజలకు సేవలు అందిస్తూ, వైసిపి బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా పని చేస్తున్నాడని కొని యాడారు. ఈ సందర్భంగా మంజునాథ్ సేవలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభినందించారు. మీ సేవలకు తగిన గుర్తింపు వుంటుందని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంజునాథ్ కు సూచించారు. దీనిపై కత్తి మంజునాథ్ మాట్లాడుతూ మంత్రి సూచనలు పరిగణలోకి తీసుకొని పార్టీ విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తా నన్నారు.

# నల్లారి కిషోర్ రెడ్డిని కలిసిన తెలుగు యువత నాయకులు.



మదనపల్లె ఫిబ్రవరి 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :టిడిపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణానికి చెందిన రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి రాటకొండ హర్షవర్ధన్ రెడ్డి, రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షులు రాటకొండ విష్ణువర్ధన్ రెడ్డిలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా మదనపల్లె నియోజక వర్గంలో ప్రస్తుత పరిస్థితులు, త్వరలో జరుగబోవు ఎన్నికల గురించి చర్చించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి మమల్ని ఎంతో ఆప్యాయంగా పలకరించారన్నారు. త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని సూచించా రన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ విధానాల పట్ల యువతకు అవగాహన కల్పించాలని, తద్వారా తెలుగు యువత బలోపేతానికి కృషి చేయాలన్నారు. తాము నియోజకవర్గంలో చేపడుతున్న కార్యక్రమాలపై ఆయనకు వివరించగా ప్రత్యేకంగా ప్రశంసించారని వారు తెలిపారు.

# టీడీపీ ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షు రాలుగా ఎం.భాగ్య లక్ష్మి



కమలాపురం, ఫిబ్రవరి 10(తరణం విలేఖరి)రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహా రెడ్డి ఆశీస్సులతో కమలాపురం నగర పంచాయతీ 10వ వార్డ్ టీడీపీ ఇంచార్జీ కౌన్సిలర్ ఎం.భాగ్య లక్ష్మికి టీడీపీ పార్టీలో కమలాపురం నియోజవర్గం ఎస్.సి.సెల్ మహిళా అధ్యక్ష పదవి ప్రకటిం చినట్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు లింగా రెడ్డి చేతులమీదుగా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భముగా ఎం.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పార్టీ కి చేసిన సేవలకు ఈ పదవి వరించిందని సహకరించిన పెద్దలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ భాష నియోజక వర్గ కాపు కార్యదర్శి దాది రామయ్య, చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జంగాలపల్లె లోమహిళలకు చీరలు పంపిణీ



సిద్ధవటం ఫిబ్రవరి 10(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం జంగాలపల్లె గ్రామపంచాయతీ కమ్మ పాలెం ఎస్సీ కాలనీలో రాజంపేట తెలుగుదేశం పార్టీ నాయకులు గంటా నరహరి ఆదేశాల మేరకు మహిళలకు చీరల పంపిణీ చేశారు.రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్ష హొదాలో ఉన్నప్పుడు మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చారు ఇప్పుడు హామీ మరచి మద్యం ఏరులై పారుతుందన్నారు. ఈ విషయం పై రాష్ట్రంలో ఉన్న మహిళలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన మండిపడ్డారు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో బజాజ్ షోరూం అధినేత అయ్యప్ప నాయుడు తెలుగు యువత కార్యదర్శి నాగభూషణం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వాల్టాచట్టాన్ని ఉల్లంఘించి పేదల సాగుభూమిలో బోర్లువేసిన వారిపై కేసు నమోదుచేయాలి

**-పేదలు సాగులోఉన్న ప్రభుత్వ భూములను అడంగల్ లో వెంటనే రెవిన్యూ సిబ్బంది ఎక్కించాలి.**

**-సిపిఎం జిల్లాకార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్.**



కడప , చిన్న చౌక్ , ఫిబ్రవరి-10-( తరణం విలేఖరి)- హొఫిబ్రవరి 09వ తేదీ ఉదయం 10 గంటలకు కాశీనాయన మండలంలోని అక్కేగుండ్లహొమపాలెం, సావిశెట్టిపల్లె, ఇటుకలపాడు గ్రామాల భూమిలేని నిరుపేదలు గడిచిన 15 సంవత్సరాలుగా పెసర, కంది లాంటి మెట్టపంటలు, వర్షాధారపు పంటలు వేసుకుంటున్న (స్థానిక దళితులు) సాగులోఉన్న ప్రభుత్వ భూములను, హైదరాబాదులోఉంటున్న శ్రీనివాసులు రెడ్డి అనే వ్యక్తి అధికారపార్టీ అండదండలతో, పేదలు సాగుచేస్తున్న ప్రభుత్వ భూమిలో దౌర్జన్యంగా ప్రవేశించి వాల్టాచట్టాన్ని ఉల్లంఘించి, దాదాపు 7 బోర్లువేసిన శ్రీనివాసులు రెడ్డిపై ల్యాండ్ గ్రాబింగ్ క్రిమినల్ కేసులు నమోదుచేసి, కాశినాయన మండలం రెవిన్యూ , పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లాకార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. పేదలు సాగుచేసుకుంటున్నా సర్వేనెంబర్ 144/2 లో 2-90, 144/3లో 4- 16, 145. 146 సర్వే నెంబర్లలో గత 15 సంవత్సరాల నుంచి పేదలు సాగుచేసుకుంటుంటే అలాంటి భూమిలో దౌర్జన్యంగా వాల్టాచట్టాన్ని ఉల్లంఘించి ఎలాంటి రెవెన్యూ అధికారుల పర్మిషన్ లేకుండా ఏడుబోర్లువేసిన విషయంపై ఆయన విచారణ చేపట్టారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి ఆర్.ఐ. దక్షిణామూర్తితో జరిగిన దౌర్జన్య పూరితమైన గురించిహొచర్చించారు. ఈ సందర్భంగా ఆయన రెవిన్యూ ఇన్స్పెక్టర్ తోహొమాట్లాడుతూ... చట్ట వ్యతిరేకంగా, దౌర్జన్యంగా బోర్లువేసిన శ్రీనివాసరెడ్డిపై వెంటనే కేసునమోదు కొరకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులకు సిఫారసు చేయాలని కోరారు. దాదాపు ఈ ప్రాంతంలో 250 ఎకరాలు ఒకేవ్యక్తి ఆధీనంలో బినామీపేర్లతో ఉండటం రెవిన్యూ అధికారులకు తెలిసిన విచారణ చేపట్టకుండా ఆన్లైన్ తొలగించకుండా తాట వేస్తున్నారని విమర్శించారు. ఇది ఎంతవరకు సమంజసము, న్యాయంగా కనిపించిందో వారే ఆలోచించుకోవాలన్నారు. 2018 సంవత్సరంలో వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో చేపట్టిన భూ పోరాటానికి ఫలితంగా అప్పటి కలెక్టర్ 6 మంది తహసిల్దారులచే విచారణ చేపట్టారు. ఆ సందర్భంలో శ్రీనివాసులురెడ్డి భూమి అంతా బోగస్అనిహొహొర్ధారణ అయి కొన్ని సర్వేనెంబర్లు ఆన్లైన్ లో కూడా తొలగించడం జరిగిందన్నారు. ఆ ఫైలు బయటకుతీస్తే జిల్లా అధికారులకు వాస్తవాలు బోధపడతాయని, నిజాలు బయటపడతాయని, కొద్దిమంది అవినీతి అధికారఘనంతో, పోలీసులతో, మండలస్థాయి రెవెన్యూ అధికారులతో శ్రీనివాసరెడ్డి కుమ్మక్కయి పేద దళితుల పైన కేసులు 15 సంవత్సరాలుగా నమోదు చేపిస్తూ వస్తున్నారని, కాబట్టి జిల్లాకలెక్టర్, జాయింట్ కలెక్టర్, విఆర్వో, ఆర్డీవోలు జోక్యంచేసుకొని వెంటనే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన వి.అన్వేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, ఎస్.గుర్రవయ్య, సి.పి.ఎం. మండల కన్వీనర్ యంబడిపోలయ్య, మండల నాయకులు ఇత్తడి నారాయణ, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై గుంతలు



నెల్లూరు ఫిబ్రవరి 10(తరణం బ్యూరో)కోవూరు మండలం వెళ్లే మార్గంలో పలు సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ముఖ్యంగా రోడ్లు దెబ్బతిని రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. కనీసం తాత్కాలిక మరమ్మతులు కూడా చేయడం లేదు.ప్రమాదకరంగా ఉన్నాయి.పెన్నా బ్రిడ్జి పై ప్రధాన రహదారిలో మధ్యలో పెద్దగుంత పడి రోజుల తరబడి మరమ్మతులకు నోచుకోలేదు. ఇక్కడ నిత్యం ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఈ దారిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, వెళుతున్నా.. పట్టించు కోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. పెన్నా బ్రిడ్జి వద్ద రహదారిలో గుంత ప్రమాదకరంగా ఉంది. నెల్లూరు నగరంలోని ప్రధాన మార్గాల్లో అడుక్కో గుంత దర్శనమిస్తోంది. ఇకనైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు రోడ్లు మరమ్మతులు చేయించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# 41వ వార్డులో కోటి 92 లక్షలతో అభివృద్ధి పనులు

## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



(విశాఖపట్నం.ఫిబ్రవరి10, తరణం ప్రతినిధి) విశాఖ స్థానిక జీవీఎంసీ 41వ వార్డులో సుమారు కోటి 92 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ శంకుస్థాపన చేశారు. ఆవార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, కోడిగుడ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 41 వ వార్డు జె. ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. కాలనీలో రూ.49.60 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, జ్ఞానాపురం జంక్షన్ వద్ద రూ. 37 లక్షలతో డ్రైనేజీలు, కవర్స్ స్లాబ్స్,సుబ్బలక్ష్మి కళ్యాణ మండపం వద్ద రూ.7 లక్షలతోఇంటర్నల్ సీసీ డ్రైన్లు, సబ్ స్టెయిన్ కాలనీ లో 12.70 లక్షలతో సీసీ డ్రైయిన్లు, పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.85.12 లక్షలతో కాన్వెంట్ జంక్షన్ నుండి బి ఆర్ టి ఎస్ రోడ్లకు ఎమ్మెల్యే వాసుపల్లి తో కలిసి పై ఐదు ప్రాంతాలలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో వేగవంతమైన అభివృద్ధి జరుగుతుందని, ముఖ్యంగా 41 వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ జీవీఎంసీ కౌన్సిల్లో ప్రజల సమస్యలపై పోరాడి సాధించుకున్నారన్నారు,మేయర్ హరి వెంకట కుమారి నగర అభివృద్ధిలో భాగంగా ప్రజలు కనీస మౌలిక వసతులు ఆధునిక కరణ పనులకు తక్షణమే స్పందించి నిధులు సమకూర్చడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి జగనన్న సారధ్యంలో ప్రజలందరూ ఆనందంగా ఉండటమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి చేయడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే సముద్రమంత తేడా ఉందని, ప్రజలు కోరుకునే పనులు జగనన్న హయాంలో త్వరగా చేయగలుగుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనలో తమ వార్డుకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్స్ వంటివి ఎన్నో నూతనంగా నిర్మించగలుగుతున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చే హామీని నెరవేర్చగలిగే వైసీపీ ప్రభుత్వంలో తమకు సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నీ గెలిపించుకొని సీఎం జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్-5, ఆర్ జి వి కృష్ణ, ఈ.ఈ , డి.ఈ.ఈ భరణి, ఏ. ఈ, సచివాలయం సిబ్బంది, 41 వ వార్డు వైసీపీ నాయకులు వేలంగిని రావు, కుమార్, శ్రీనివాస్, చిన్ని రెడ్డి, మహిళా కార్యకర్తలు, స్థానికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల పక్షపాతి వైసిపి ప్రభుత్వం..

## సిఎం జగన్ మోహన్ రెడ్డి,ఎంపి,ఎమ్మెల్యే తో పాటు గౌరవ న్యాయ స్థానం వారికీ కృతజ్ఞతలు తెలియజేసిన అన్నమయ్య జిల్లా వైసిపి విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్..



అన్నమయ్య ఫిబ్రవరి 10 (తరణం బ్యూరో)ముస్లిం మైనార్టీల పక్షపాతి వైసిపి ప్రభుత్వం అని అన్నమయ్య జిల్లా వైసిపి విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ కాన్ .అన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఫయాజూర్ రహ్మాన్ లు.2015 లో జరిగిన బక్రీద్ అల్లర్ల కేసును కొట్టి వేసిన సందర్భంగా బాధితులతో కలిసి వారు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతు బక్రీద్ పర్వదినం సందర్భంగా సంప్రదాయ కుర్బాన్నిలో బాగంగా జరుపుకునే పండుగ పై కొంత మంది కుట్రలు పన్ని అల్లర్లు జరిగేలా ప్రేరేపించి పైశాచిక ఆనందం పొందారన్నారు. అబద్ధపు ప్రచారాలు చేస్తూ లేని వారిపై కేసులు బనాయించడం చాలా బాధాకరం. అటువంటి తరుణంలో ఇంతకాలం తర్వాత పూర్వ పరాలు పరిశీలించిన న్యాయస్థానం తమకు ఎటువంటి సంబంధం లేదని తేల్చడం జరిగిందన్నారు.అన్ని సామాజిక వర్గాల ప్రజలకు అండగా ఉంటూ మత సామరస్యం పెంపొందెలా బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రజా నాయకులు కేవలం వారి స్వార్థ రాజకీయాల కోసం అక్రమంగా కేసులు బానాయించడం దుర్మార్గం అన్నారు. పార్టీలతో సంబంధం అక్రమ కేసును కొట్టి వేసేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి లకు అన్నమయ్య జిల్లా వైసీపీ మైనార్టీ విభాగం అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ రెహమాన్, కౌన్సిలర్ అన్నాసలీం బాధితులలో పాటు ఇతర మైనార్టీ నేతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాయచోటి ప్రాంతానికి చెందిన పలువురు ముస్లిం లకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆసిసీసులతో ఎమ్మెల్యే,ఎంపి ల సహకారంతో ఎమ్మెల్సి ,మున్సిపల్ చైర్మన్ ,వైఎస్ చైర్మన్ లతో పాటు సామాన్యులను సైతం కౌన్సలర్లను చేయడం జరిగిందన్నారు .ముస్లిం అభున్నతి తో పాటు ఈద్గా,మసీదులు అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందన్నారు .

# రెండవసారి ఏపీఎండిసి కార్పొరేషన్ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన షమీమ్ అస్లాం.

## సన్మానించిన మదనపల్లె వైయస్సార్సీపి సమన్వయ కర్త నిస్సార్ అహ్మద్.





మదనపల్లె ఫిబ్రవరి 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రెండవసారి ఏపీఎండిసి కార్పొరేషన్ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన షమీమ్ అస్లాంను శనివారం ఆమె స్వగృహం నందు మదనపల్లె వైయస్సార్సీపి సమన్వయ కర్త నిస్సార్ అహ్మద్ పార్టీ నాయకులతో కలసి వెళ్లిసన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా దుశ్యాలువ, పూల మాల, పుష్ప గుచ్చం తో సన్మానించి పార్టీ కోసం ఆమె అందిస్తున్న సేవలను కొనియాడారు. ఆమె పార్టీ కోసం చేస్తున్న సేవలను గౌరవిస్తూ రెండవ పర్యాయం తిరిగి కార్పొరేషన్ చైర్ పర్సన్ గా కొనసాగిస్తూ అధిష్టానం గౌరవించడం జరిగిందని నిస్సార్ అహ్మద్ అన్నారు. పార్టీ లో సీనియర్ నాయకులు గా ఆమె తో కలసి ప్రయాణం చేయడం సంతోషం గా పందని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీ లను గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి సముచిత స్థానం కల్పిస్తున్నారనడానికి తమకు వచ్చిన అవకాశాలే నిదర్శనమని చెప్పారు. ఏపీఎండిసి కార్పొరేషన్ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం మాట్లాడుతూ త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎం పి గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే గా సిస్సార్ అహ్మద్ ను గెలిపించి జగనన్న ను ముఖ్య మంత్రి ని చేసుకోవాల్సిన అవసరం చాలా ఉందన్నారు. పార్టీ లో మహిళలకు పెద్ద పీట వేస్తూ తండ్రి కి మించిన తనయుడుగా అన్ని వర్గాలు అభివృద్ధి కి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముస్లిం లను అభివృద్ధి చేయడానికి జగనన్న ఎన్నో విధాలుగా అండగా నిలచారన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపిని గెలిపించు కోనే బాధ్యత పార్టీ శ్రేణుల భుజస్కందాలపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి, వైస్ ఛైర్మన్ జింకా వెంకటా చలపతి, కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్, బొమ్మాడి రామకృష్ణా రెడ్డి, ఎస్.వి.రమణ, కొండుపల్లి ప్రసాద్ బాబు, రామిశెట్టి శివయ్య, ఈశ్వర్ నాయక్, ఎం.వి.రమణ, రాజేష్, రేణుకమ్మ, సుగుణ ఆంజనేయులు, ముబీనా సలీం, సాయిశేఖర్ రెడ్డి, నరేంద్ర (నర్రీ బాబాయ్), నాయకులు క్రిస్టోఫర్, వినూతా భాయి మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం ఉన్నతమైన కార్యక్రమం

## -జె.బి.వి.యస్. ది ప్రిజర్వర్ సేవాసమితి.







కడప, చిన్న చౌక్, ఫిబ్రవరి -10-(తరణం విలేఖరి)-ప్రస్తుతం ఉన్నపరిస్థితుల్లో రక్తందొరకడం ఎంతో కష్టంగాఉందని యువత సేవాదృక్పథంతో ముందుకువచ్చి రక్తదానంచేసి ఒక మనిషి ప్రాణాన్ని నిలబెట్టడంలో సహాయం చేయాలని జె.బి.వి.యస్. ది ప్రిజర్వర్ సేవాసమితి అధ్వర్యంలో చేపట్టిన రక్తదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెహ్రూ యువకేంద్ర డిస్టిక్ యూత్ ఆఫీసర్ మణికంఠ అన్నారు. జె.బి.వి.యస్. ది ప్రిజర్వర్ సేవ సమితి అధ్వర్యంలో ప్రాజెక్ట్ ఔషధ సమర్పణలో భాగంగా కడప నగరంలోని స్థానిక నాగార్జున మహిళ డిగ్రీ కళాశాల మరియు కడప యూత్ హాస్టల్ నందు ఒకేసారి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ మరియు సంస్థ వ్యవస్థాపకుడు అయిన ఎం అశోక్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో రక్తం ఎంతోఅవసరం పడుతుందని అన్నారు.ఈ రక్తదాన శిబిరంలో అబ్బాయిలే కాకుండా 20 మందికి పైగా నాగార్జున మహిళా డిగ్రీకళాశాలకు చెందిన అమ్మాయిలు రక్తదానం చేయడం తనకి ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో రక్తదానంచేసిన విద్యార్థినీ విద్యార్థులకు నాగార్జున మహిళా డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ సూర్యనారాయణరెడ్డి అభినందనలు తెలిపారు. రెండు రక్తదాన శిబిరాలకు కలిపి 55 యూనిట్లుపైగా రక్తం కలెక్ట్ చేసినందుకు రిమ్స్ సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుబ్బ నరసయ్య,రిమ్స్ సిబ్బంది మరియు సంస్థ సభ్యులైన అయిషా,ప్రియా,మహిత, సులమాన్,యుగంధర్,మునివర్ధన్ మరియు పెద్దసంఖ్యలో యువత పాల్గొన్నారు.

# అవార్డుల ప్రక్రియ సందర్భంగా అన్నదాన కార్యక్రమం.




చిట్వేలి ఫిబ్రవరి 10(తరణం విలేకరి ): మండల పరిధిలోని అనుంపల్లి కు చెందిన గుత్తి జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు భారతరత్న ప్రముఖ సినీ నటుడు కొణిదెల చిరంజీవి పద్మ విభూషణ్ అవార్డులు ప్రకటించిన సందర్భంగా శనివారం అనుంపల్లి భగత్ సింగ్ యువజన సంఘం వారు రేణిగుంట దగ్గర అభయ క్షేత్రం నందు సుమారు 200 మంది అనాధ పిల్లలకు మరియు వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని తెర పైన చూపించడంలోనూ భారతదేశంలో తెలుగోడి గొప్పతనాన్ని తెలియజేయడంలోనూ ఇద్దరి పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదని వారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు యువనాయకుడు మల్లెం హేమంత్ కుమార్ ,పసుపులేటి వెంకటరమణ , మాదినేని బాల, పసుపులేటి తేజ, గుత్తి మురళి, మాదినేని రాజా తదితరులు పాల్గొన్నారు.

# నాసేన కోసం నావంతు కమిటీ సభ్యురాలిగా దారం అనిత.

## శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనసన్మానం.




మదనపల్లె ఫిబ్రవరి 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :నాసేన కోసం నావంతు కమిటీ సభ్యురాలిగా అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణానికి చెందిన దారం అనిత నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం పట్టణంలోని, బర్మా వీధిలో గల జనసేన పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ సోదరి సమానురాలైన దారం అనితకి నా సేన కోసం నా వంతు సాయం రాష్ట్ర కమిటీలో చోటు కల్పించడం శుభపరిణామ మన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం జనసేన పార్టీ మదనపల్లె పట్టణ అధ్యక్షుడు జగదీష్ బాబు నాయిని మాట్లాడుతూ నా సేన కోసం నా వంతు సాయం అనే రాష్ట్రస్థాయి కమిటీలో నియమితమైన దారం అనితకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతు, ఆమె ఇప్పటికే ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దారం హరి ప్రసాద్, యువ నాయకులు శ్రీరామ హరిహరన్, పట్టణ అధ్యక్షుడు జగదీష్ బాబు నాయిని, జనసేన వీర మహిళలు మల్లికా, రూప, సుప్రజ, జనసేన నాయకులు కొణిదల శంకర్, తుపాకుల ధరణి, ఆకుల శంకర, అశ్వత్, వినయ్ కుమార్, రెడ్డి శేఖర్, గంగాధర్, బహుదూర్ యాసీన్, గణేష్, నవాజ్, హర్ష, సోను లు పాల్గొన్నారు.

# చేవెళ్ల లో జరిగే పార్లమెంట్ మహిళ రివ్యూ మీటింగ్ కు బయలుదేరిన శేరిలింగంపల్లి ఇంచార్జి..జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 10 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం సీఎం అనుములు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం చేవెళ్ల పార్లమెంట్ మహిళ రివ్యూ మీటింగ్ కు కదిలిన శేరిలింగంపల్లి మహిళ నాయకులు, కార్యకర్తలు. నల్లగండ్ల గ్రామం నుండి బస్సులో బయలుదేరిన కార్యకర్తలను జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మహిళలకు పెద్ద పీట వేస్తుందని, మంత్రివర్గంలో వారికి సముచిత స్థానం కల్పించిందని, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఘానా విజయాని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో పని చేసి విజయదంక మోగించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు, శనివారం చేవెళ్ల పార్లమెంట్ మహిళ సమావేశానికి కదిలిన శేరిలింగంపల్లి మహిళ నాయకులను, కార్యకర్తలు రానున్న ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో



కాంగ్రెస్ పార్టీ జెండాను చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో ఎగిరి వేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్, ఆయా శాఖ

### కేటాయించిన..ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 10 (తరణం ప్రతినిధి):హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 2,75,891 కోట్లతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ వ్యయం 2,01,178 కోట్లుమూలధన వ్యయం 29,669 కోట్లు, నీటిపారుదల శాఖకు 28,024 కోట్లు, వ్యవసాయ శాఖకు 19,746 కోట్లువిద్యారంగానికి 21,389 కోట్లువైద్యారోగ్య రంగానికి 11,500 కోట్లు, గృహజ్యోతి పథకానికి 2,418 కోట్లు, ట్రాన్స్‌కో, డిస్కమ్‌లకు 16,825 కోట్లు, గృహ నిర్మాణ శాఖకు 7,740 కోట్లు, పరిశ్రమల శాఖకు 2,543 కోట్లు కేటాయింపు, ఐటీ శాఖకు 774 కోట్లు కేటాయింపు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 40,080



కోట్లు, పురపాలక శాఖకు 11,692 కోట్లు, మూసీ నది అభివృద్ధి కోసం 1000 కోట్లు, ఎస్సీ గురుకులాల భవన నిర్మాణాలకు 1000 కోట్లు, ఎస్టీ గురుకులాల భవన నిర్మాణాలకు 250 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి 21,874 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి 13,313 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి 2,262 కోట్లు, బీసీ గురుకులాల స్వంత భవనాల నిర్మాణానికి 1,546 కోట్లు, బీసీ సంక్షేమానికి 8,000 కోట్లు, రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ఓటన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెటారు.

# వడ్యాల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్





నిర్మల్ ఫిబ్రవరి 10(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా లక్ష్మన్ చాంద ,వడ్యాల ఉన్నత పాఠశాలను జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ శనివారము ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి పదవ తరగతి విద్యార్థుల తరగతి గదికి వెళ్లి, నేడు జరుగుతున్న పదవ తరగతి జీవ శాస్త్ర ప్రత్యేక పరీక్షను పరిశీలించి, వారితో మాట్లాడారు. విద్యార్థుల వంద శాతం హాజరు పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం, సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరై, చక్కగా చదివి, ఉపాధ్యాయులు నిర్వహించే విషయాల వారి స్లిప్ టెస్ట్ లను బాగా వ్రాయాలని పేర్కొన్నారు. విద్యార్థులు మన జిల్లా నుండి అత్యధిక ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించాలని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు విషయాల వారీగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిని దత్తత తీసుకోవాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేసి, 100% ఉత్తీర్ణులు అగునట్లు చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా తరగతి గదిలో ఉన్న ఐ ఎఫ్ పిప్యానెల్ పనితీరును, ఉపయోగించే విధానంను ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో నిర్మించబడిన డైనింగ్ హాల్ ను, మధ్యాహ్న భోజన సరుకుల నాణ్యతను , మధ్యాహ్న భోజనం వండే తీరును పరిశీలించి, తాజా కూరగాయలు, నాణ్యమైన వస్తువులను

ఉపయోగించి, మెనూ ప్రకారం పోషకాలతో కూడిన శుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని మధ్యాహ్న భోజన సిబ్బందికి సూచించారు. భోజన వంట గది పరిసరాలు పరిశుభ్రంగా ఉండునట్లు చూడాలన్నారు. పదవ తరగతికి నిర్దేశించిన ప్రత్యేక ప్రణాళిక సరిగా అమలు అయ్యేలా చూడాలనీ , ప్రత్యేక తరగతులను పర్యవేక్షించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రవీందర్, యం అర్ వోశ్రీలత, డి పీ ఆర్ ఓ తిరుమల, గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు అశోక్ వర్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అలేఖ్య నుహత్య చేసిన ప్రేమ ఉన్మాది శ్రీకాంత్ ను హత్యకు ప్రేరేపించిన అతని కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించాలి





ఖానాపూర్ ఫిబ్రవరి 10(తరణం బ్యూరో)గురువారం ఖానాపూర్ పట్టణ శివాజీ నగర్ లో ప్రేమ ఉన్మాది శ్రీకాంత్ అలేఖ్య పై కత్తితో దాడి చేసి చంపి వేయడాన్ని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మాస్ లైన్, పి ఓ డబ్ల్యు, జన సమితి లు తీవ్రంగా ఖండించాయి, ఈరోజు అంబేద్కర్ నగర్ లోని అలేఖ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంటి ముందు జరిగిన ప్రెస్ మీట్ లో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య , ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కే రాజన్న, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శి సమత కట్ట లక్ష్మి, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు తిలక్రావు, లు మాట్లాడుతూ, ప్రేమ పేరుతో ఉన్మాది గామారిన శ్రీకాంత్ అలేఖ్యను అత్యంత కిరాతకంగా హత్య చేయడం దారుణమని అడ్డువచ్చిన వదినను చిన్న బాబును విచక్షణ రైతంగా గాయపరచడం జరిగింది, ఇదిదుర్మార్గం,ఈ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు,ఇష్టం లేకున్నా ప్రేమించాలని వేధిస్తూ, చంపడం,ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకోవడం తీవ్రమైన నేరముగా పరిగణించాలని నేరస్తుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, గతంలో పోలీస్ స్టేషన్లో ఇరువర్గాలను పిలిచి పంచాయతీ నిర్వహించినప్పటికీ, శ్రీకాంత్ అనే వ్యక్తి ఒక ఉన్మాదిగా మారి, మరొక ఊరికి పెండ్లి సంబంధం కుదిరినప్పటికీ, దానిని క్యాన్సల్ చేయించడం తోనైనా పోలీసులు జాగ్రత్త వహించి నిందితులపై నిగా పెట్టి కౌన్సిలింగ్ ఇచ్చి వారానికి ఒకరోజు కండిషన్ పెట్టి ఉంటే ఇలాంటి ఘటనలు జరిగేవి కావు అని పోలీస్ సిబ్బంది ముందస్తు జాగ్రత్త లేకపోవడంతో ఒక నిండు ప్రాణము ప్రేమ ఉన్మాదానికి బలైందని ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది జాగ్రత్తపడాలని,కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చట్టాలను కఠినంగా చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, ఈ హత్యకు పాల్పడిన శ్రీకాంత్ను తో పాటు హత్యకు ప్రేరేపించిన కుటుంబ సభ్యులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ హత్యను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ప్రజా సంఘాలు ఖండించాలని అలేఖ్య కుటుంబానికి న్యాయం జరిగే వరకూ అండగా ఉండాలని తెలిపారు

# మస్కాపూర్ స్కూల్లో ఇంద్రజాల ప్రదర్శన

ఖానాపూర్ ఫిబ్రవరి 10(తరణం బ్యూరో) ఖానాపూర్ మండలము ప్రాథమిక పాఠశాల మస్కాపూర్ లో శనివారం మధ్యాహ్నం మ్యాజిక్ షో ప్రదర్శన జరిగింది . నిర్మల్ పట్టణానికి చెందిన ఇంద్రజాలికుడు పండరీ తమ అద్భుతమైన ప్రదర్శన అందరిని మంత్ర ముగ్ధుల్ని చేసి అకట్టుకుంది . విద్యార్థుని ,విద్యార్థులు సంతోషంగా ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి ,ఉపాధ్యాయులు మురళీధర్, సంగీత, ప్రవళిక,రోషిని విద్యార్తిని, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.



# సొంత నిధులతో అభివృద్ధి పనులును చేసిన ఎడ్ల రమేష్

### ఘనంగా సన్మానించిన..ముస్లిం సోదరులు



పఠాన్ చేరు, ఫిబ్రవరి 10 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ లోని బీరంగూడలో దర్గా, మసీద్ కు సొంత నిధులతో అభివృద్ధి పనులు చేసినందుకు బీరంగూడ ముస్లిం సోదరులు కౌన్సిలర్ ఎడ్ల రమేష్ ని ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎడ్ల రమేష్ మాట్లాడుతూ..కులమతాలకు అతీతంగా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, అభిమానులు, బీరంగూడ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అలేఖ్య హంతకుడు శ్రీకాంత్ కు సహచరులకు, న్యాయవాదులు సహకరించవద్దు కోరిన కుటుంబ సభ్యులు

ఖానాపూర్ ఫిబ్రవరి 10(తరణం బ్యూరో) అత్యంత కిరాతకంగా ఉన్మాదంతో అలెక్యను నడిరోడ్డుపై నరికి చంపిన శ్రీకాంత్ కు న్యాయవాదులు సహకరించవద్దని కుటుంబ సభ్యులు మహిళ సంఘాలువిలేకరుల సమావేశంలో కోరారు నిర్మల్ జిల్లాఖానాపూర్ పట్టణంలో ఇటీవల నడి రోడ్డు పై ఆలేఖ్య ను హత్య చేసిన శ్రీకాంత్, శ్రీకాంత్ కు సహకరించిన వారికి కఠినంగ శిక్ష విధించాలని అన్నారుతనకూతురుని దారుణంగా హత్య చేసిన శ్రీకాంత్ తరపున ఏఒక్క న్యాయవాది వాదించకూడదని తెలంగాణా బార్ కౌన్సిల్ ని ఆలేఖ్య కుటుంభ సభ్యులు పత్రిక ముఖంగా కోరారు

# మామడ పోలీస్ స్టేషన్లు ఆకస్మిక తనిఖీ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్ ఫిబ్రవరి10 (తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా లోని మామడ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆకస్మిక తనిఖీ చేశారు. మామడ పోలీస్ స్టేషన్ ను చేరుకున్న ఎస్పీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, అధికార పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మామడ పోలీస్ స్టేషన్ లో నమోదు కేసు వివరాలతో పాటు, వాటి స్థితిగతులపై ఆరా తీశారు. అనంతరం శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ సంబంధిత స్టేషన్ అధికారికి పలు సూచనలు చేశారు.

# పీవీ నరసింహారావు తెలంగాణ ప్రజలకే గర్వకారణం

### టిఆర్ఎస్ నార్సింగి పట్టణ ప్రధాన కార్యదర్శి భూపతి



(మెదక్ జిల్లా) ఫిబ్రవరి 10 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భూపతి రాజు. మీడియాతో మాట్లాడుతూ పీవీ నరసింహారావు తెలంగాణ ముద్దుబిడ్డ భారతరత్న పొందడం సంతోషకరమని అన్నారు తెలంగాణ మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న రావడం తెలంగాణ ప్రజలందరూ గర్వించవలసిన విషయమని కొనియాడారు బహుభాషా కోవిదుడు ఆర్థిక సంస్కరణలకు తెలంగాణ జాతి ప్రతిష్టతను ఖండంతరాలకు చాటిన గొప్ప వ్యక్తి అని ఆయనను పొగిడారు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటిసారిగా డిమాండ్ చేసింది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కు భారతరత్న ఇవ్వాలని పేర్కొన్నారు తెలంగాణ ప్రజలు గర్వించదలిగిన విషయమని ఆనందపడ్డారు

# గంగమ్మ దేవత ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులకు దరఖాస్తులు ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 10 తరణం విలేఖరిమండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయము ధర్మకర్తల మండలి సభ్యులకు దరఖాస్తులును ఆహ్వానిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ కర్నూల్ ఉప కమిషనర్ గురుప్రసాద్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆలయ ప్రత్యేక అధికారి రవీంద్ర రాజు శనివారం తెలియజేశారు. ఈ మేరకు దేవాధాయ ధర్మాదాయ శాఖ నుండి గంగమ్మ ఆలయ కార్యాలయానికి నూతన నియామక ఉత్తర్వులు వెలువడ్డాయి అని , 20 రోజుల లోపు సభ్యులు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని రవీంద్ర రాజు తెలిపారు.దరఖాస్తులు చేసుకున్న వారు దేవాదాయ ధర్మాదాయ కర్నూల్ ఉప కమిషనర్ కార్యాలయంలో అందజేయాలని ప్రత్యేక అధికారి రవీంద్ర రాజు తెలిపారు.

# దేశ ప్రధానిగా నరేంద్ర మోడీకి మరొకసారి అవకాశం ఇవ్వండి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ నాయుడు



రాజంపేట. ఫిబ్రవరి.10 (తరణం ప్రతినిధి)దేశ ప్రధానిగా నరేంద్ర మోడీకి మరోసారి అవకాశం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. శనివారంపల్లెకి పోదాం కార్యక్రమంరాజంపేట పోలీ ఎస్టి కాలనీ, వైబియన్ పల్లిలోని హనుమాన్ నగర్ ,రజకుల కాలనీలలో జిల్లాలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పల్లెకి పోదాం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ రమేష్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర%శీ%లో నరేంద్ర మోడీకి మరొకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు .అలాగే నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలలో చేసిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి వారికి కరపత్రం మోడీ క్యాలెండర్ లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.గత పది సంవత్సరాల్లో ఎలాంటి అవినీతి ఆరోపణ లేకుండా స్వచ్ఛమైన పరిపాలన అందించడమే కాకుండా కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు విషయంలో, అయోధ్యలో రామాలయం నిర్మించడంలో, అలాగే పేద ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యం ఇవ్వడం ,10 లక్షల రూపాయల తో కూడిన ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ కార్డు ఇవ్వడంలో గానీ, రైతులకు కిసాన్ సన్మాని ద్వారా సంవత్సరానికి 6000 ఇవ్వడంలో గాని, మహిళలకు నిరుద్యోగులకు ముద్ర లోన్స్ , ఎమ్మెస్ ఎమ్మి లోన్స్ , మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం ఇలా అనేక రకాల సంక్షేమ పథకాలు చేస్తున్న మోడీకి మరొకసారి అవకాశం ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. హరిప్రసాద్ బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పి పాపయ్య, బిజెపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి జె కె నాగరాజు ,బిజెపి సీనియర్ నాయకులు హనుమంతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాకాణీ..నువ్వు రాష్ట్రానికి మంత్రివా..నాకు గుమస్తావా

## మాజీ మంత్రి సోమిరెడ్డి

నెల్లూరు ఫిబ్రవరి 10(తరణం బ్యూరో )కంటైనర్ టెర్మినల్ తరలిపోతోందని జనవరి 20న నేను బయటపెట్టే వరకూ తేలుకుట్టిన దొంగలా ఉన్నావు,ఏపీ మారిటైం బోర్డు యజమానిగా ఉన్న పోర్టు కోసం కేంద్ర ప్రభుత్వానికి జనవరి 24న లేఖ రాశావా. ఏవీ ఆ ఆధారాలు బయటపెట్టాలి.మార్చి 9వ తేదీ లోపు 8 కంటైనర్ వెజల్స్ కృష్ణపట్నం పోర్టుకు రప్పించలేకపోతే వచ్చే ఎన్నికల్లో నామినేషన్ వేయకుండా దూరంగా ఉంటావా,కంటైనర్ టెర్మినల్ ను తమిళనాడుకు తరలిస్తున్న అదానీ సంస్థకు పోర్టు లైసెన్స్ రద్దు చేయించే దమ్ము నీకుందా ముత్తుకూరులో మీడియాతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిమాట్లాడుతూ.ద గ్రేట్ మినిస్టర్, మై ఫ్రెండ్ కాకాణి ఈ రోజు నన్ను నోటికొచ్చినట్టు తిట్టాడు.గోవా నుంచి రూ.10 లెక్కన మందు తెచ్చి ఓటర్ల గొంతులో పోసి చంపింది నేనే నకిలీ మద్యం కేసులో తోటి ముద్దాయిలందరినీ జైలుకు పంపించి బెయిల్ తెచ్చుకున్నది నేనేవిదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులకు సంబంధించి నకిలీ పత్రాలు తయారుచేయించింది నేనే. గ్యాంగ్ లీడర్ని తప్పించుకుని మిగిలిన వారిని జైలుకు పంపించింది నేనే కోర్టులో ఫైళ్లు దొంగతనం చేసి చివరకు కుక్క గెలిచిందని చెప్పింది కూడా నేనే వావిలేటిపాడులో దళితుల భూమి 4.70 ఎకరాల భూమి ఆక్రమించింది నేనే సర్వేపల్లి రిజర్వాయర్ లో గ్రావెల్, కనుపూరు చెరువులో మట్టి, ప్రభగిరిపట్నం కొండ..ఇవన్నీ ఎత్తేసింది నేనే జెన్ కో నుంచి వచ్చే బూడిద నుంచి కసుమూరు తిప్ప వరకు లేపేసిందే నేనే కృష్ణపట్నం పోర్టు రోడ్డులో టోలుగేటు తెరిచి కోట్ల రూపాయలు దండుకున్నది నేనే. పొదలకూరు బస్టాండ్ సెంటర్ లో నిలబడి ఎవరిని అడిగినా నీ బతుకేందో చెబుతారు.నేను పుట్టే నాటికే మా కుటుంబానికి సినిమా హాళ్లు, నేడు నెల్లూరు కార్పొరేషన్ లో కలిసిన ప్రాంతంలో విలువైన భూములన్నాయి. నాగేశ్వరరావు సినిమాను చూసేందుకు శ్రీనివాసమహల్ కు వచ్చిన కాకాణి గోవర్ధన్ రెడ్డిని టికెట్ క్యూలో జనం తొక్కేశారు. ప్రొజెక్టర్ రూమ్ లో స్నేహితులతో కలిసి సినిమాలు చూసినోడిని నేనైతే. అక్కినేని ఫ్యాన్స్ కాళ్ల కింద నలిగిపోయిన నేల టికెటోడివి నువ్వు నిద్రలేసి పోర్టుమీద పడి దోచుకుంటున్న ఆయనకు కంటైనర్ టెర్మినల్ తరలిపోతున్న విషయం తెలియదంట జనవరి 24న టెర్మినల్ ఉద్యోగులు అర్జీ ఇచ్చే వరకు ఏమీ ఎరగడంట. అప్పుడు ఆయన కేంద్ర ప్రభుత్వానికి లెటర్ పెట్టాడంట. నేను ఎందుకు పెట్టలేదో చెప్పాలంటరాష్ట్ర మంత్రిగా వ్యవహరిస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డికి కొంచెమైనా సిగ్గు, శరముందా. నేను లెటర్ పెడితే, నువ్వు నాకు గుమస్తావా సర్వేపల్లి నియోజకవర్గ రైతులు తాతముత్తాల నుంచి వస్తున్న భూములతో పాటు గ్రామాలకు గ్రామాలను త్యాగం చేస్తే కృష్ణపట్నం పోర్టు ఏర్పడింది.పోర్టుతో బతుకులు బాగుపడతాయనుకుంటే కాకాణి తెరిచిన అక్రమ టోలు గేటుతో అదానీకి వళ్లు మండి కంటైనర్ టెర్మినల్ ను తమిళనాడుకు తరలించేశారు. జనవరి 20వ తేదీ నేను మీడియా ముందుకొచ్చి కంటైనర్ టెర్మినల్ మూసేస్తున్నారని చెప్పేవరకు నీకు తెలియదాప్రతిష్టాత్మకమైన కంటైనర్ టెర్మినల్ సొంత నియోజకవర్గం నుంచి పక్క రాష్ట్రానికి తరలిపోతుంటే తెలియని వ్యక్తి ఈ రాష్ట్రానికి మంత్రాజనవరి 24న నువ్వు కేంద్ర ప్రభుత్వానికి లేఖ ఇస్తే దానికి సంబంధించిన డిస్పాచ్ రశీదు, నీకు వచ్చిన అక్నాలడ్జిమెంట్ మీడియా ముందు పెట్టు ఏపీ మారిటైం బోర్డు యాజమాన్యంలో ఉన్న పోర్టు కోసం సెంట్రల్ మినిస్టర్ కు లెటర్ పెట్టానని చెప్పడం విడ్డూరంగా ఉంది.పోర్టు ఎవరి యాజమాన్యంలో ఉందో కూడా తెలియని నువ్వు ఈ రాష్ట్రానికి మంత్రి కావడం ప్రజలు చేసుకున్న ఖర్మ కంటైనర్ టెర్మినల్ ను పొరుగు రాష్ట్రానికి తరలిస్తున్న పోర్టు యాజమాన్యానికి లైసెన్సులు రద్దు చేయించే దమ్ము నీకుందాకృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ ను మూసేస్తే నేను ఉండనంటూ ప్రగల్భాలు పలికావు జనవరి 31వ తేదీకే టెర్మినల్ మూసేశారు. ఇంకా ఉండావు. సిగ్గు, శరం లేని నీకు ఇవన్నీ అలవాటే ప్రభగిరిపట్రం కొండపై బండను తాకితే నా శవం లేస్తుందంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శపథాలు చేశావు. అధికారంలోకి రాగానే బండ ఏం ఖర్మ, ఏకంగా రెండు కొండలు లేపేశావు,దేగపూడి బండేపల్లి కాలువ పనులు పూర్తిచేయలేకపోతే 2024 ఎన్నికల్లో ఓట్లు అడగనన్నావ్. ఇక నువ్వు పోటీ చేసేదీ లేదు. ఓట్లు అడిగేది లేదు, ఒక పద్ధతిగా రాజకీయాలు చేసే మమ్మల్ని ఎందుకు రెచ్చగొడుతావు. నువ్వు ఎంత రెచ్చగొట్టినా నీలా నీచమైన భాష మాకు రాదు, గతంలో నెలకు 10 నుంచి 14 కంటైనర్ వెజల్స్ కృష్ణపట్నం పోర్టు టెర్మినల్ కు వచ్చేవి. యనకు ఆధారాలు చూపాలంట. టోల్ కట్టలేదని అర్ధరాత్రి వాహనాలు నిలిపివేస్తే బీపీ, షుగర్లు పెరిగిపోయి ఆర్తనాదాలు పెట్టిందెవరు. వాహనాల టైర్లు తగలబెట్టేస్తామని బెదిరించి మరీ టోలు గుంజిందెవరు నీ ముఖం చూసి అఖిలపక్షానికి ఎవరైనా పిలుస్తారా. ఏనాడైనా నీ ముఖానికి ఒక ఉద్యమం చేసిన చరిత్ర ఉందా అన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు, విద్యార్థుల సమిష్టి కృషితో మాదకద్రవ్యాల నిర్మూలన

## డ్రగ్స్‌పై పోరాడడంలో యువత చురుగ్గా పాల్గొనాలి..సందీప్ శాండిల్య





శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 10 (తరణం ప్రతినిధి):మూడు కమిషనరేట్ల పరిధిలో మాదకద్రవ్యాల వినియోగం, నివారణపై అవగాహన కల్పించే లక్ష్యంతో, రాచకొండ భద్రతా మండలి రాచకొండ పోలీస్ కమిషనరేట్ సహకారంతో, శనివారం హైదరాబాద్‌లోని బిట్స్ పిలానీ క్యాంపస్‌లో మత్తుపదార్థాల దుర్వినియోగ నిరోధక సదస్సు -2024 ను నిర్వహించింది. కార్యక్రమంలో డ్రగ్స్‌పై అవగాహన కల్పించే మార్గదర్శకాల పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టీఎస్ఎన్ఏబీ) డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ..డ్రగ్స్ వినియోగం సమాజంపై, ముఖ్యంగా యువతపై ఎలాంటి దుష్ప్రభావం చూపుతోందో వివరించారు. డ్రగ్స్, ఇతర నిషేధించబడిన సైకోట్రోపిక్ పదార్థాలు వాడడం ద్వారా తెలివైన విద్యార్థులు తమ విద్య, భవిష్యత్తును ఎలా పాడు చేసుకుంటున్నారో వివరించారు. అన్ని రకాల మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉ ందని ఆయన హామీ ఇచ్చారు. డ్రగ్స్‌పై పోరును సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ లక్ష్యాన్ని సాధించే సామాజిక ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పోలీసులకు సూచించారు. నగరంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కొత్త సంవత్సరానికి ముందు 90 పబ్‌లను తనిఖీ చేశామన్నారు.డ్రగ్స్ ప్రాణాంతకమని, వాటి వినియోగం వల్ల మెదడు నియంత్రణ కోల్పోతుందని, జీవితంలో అనేక అనర్థాలకు దారితీస్తాయని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ వాడితే ముందు రెచ్చిపోయి ఆ తర్వాత అలవాటైపోతుంది, అది లేకుండా బతకలేం అన్న స్థాయికి దిగజారుస్తుందని అన్నారాయన. మత్తు పదార్థాలు ఒక్కసారి సేవిస్తే వాటికి శరీరం అలవాటు పడుతుందని, వాటిని మానుకోవాలని, డ్రగ్స్‌కు బానిసలుగా మారిన వారి జీవితాలు దుర్భరంగా మారుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాచకొండ సిపి సుధీర్ బాబు ప్రసంగిస్తూ.. విద్యార్థులు తమ జీవితంలో ఒక్కసారి కూడా డ్రగ్స్‌ని ఉపయోగించవద్దని కోరారు. విద్యార్థులకు భరోసా ఇస్తూ అన్ని కళాశాలలు, హాస్టళ్లలో అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. అదే సమయంలో, డీలర్లు, డ్రగ్ సరఫరా దారుల నుండి వినియోగదారుల వరకు మొత్తం డ్రగ్ చైన్‌ను నాశనం చేయడానికి మేము కఠినమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాచకొండ పోలీసులు ఏడాది ప్రారంభం నుండి ఇప్పటి వరకు మొత్తం 12 పీడీ కేసులను నమోదు చేశారని, సుమారు ఐదు కోట్ల విలువైన డ్రగ్స్, ఇతర నిషేధిత సైకోట్రోపిక్ పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డ్రగ్స్ విక్రయదారులు, వినియోగ దారులను గుర్తిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, సరఫరా గొలుసును ఛేదించేందుకు ఆ సమాచారం ఉపయోగ పడుతుందని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ వ్యాపారులు వాటిని వినియోగించరని, యువతకు మాత్రమే డ్రగ్స్ విక్రయిస్తున్నారని యువత గమనించాలని అన్నారు.మాదకద్రవ్యాల దుర్వినియోగం నిషేధించబడిన ఇతర మందుల వాడకానికి వ్యతిరేకంగా మరింత అవగాహన కార్యక్రమాలు అవసరమని సీపీ నొక్కి చెప్పారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు సీపీ సూచించారు. డ్రగ్స్ వాడడం వల్ల వారి విలువైన శారీరక, మానసిక ఆరోగ్యం అనేక విధాలుగా నాశనం అవుతుందని పేర్కొన్నారు. డ్రగ్స్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొని డ్రగ్స్ ఫ్రీ సొసైటీగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని సీపీ సూచించారు. డ్రగ్స్‌పై పోరులో రాచకొండ భద్రతా మండలి చేస్తున్న కృషిని సీపీ అభినందించారు. రాచకొండ కమిషనరేట్ ఆర్‌కెఎస్‌సితో కలిసి మాదకద్రవ్యాల దుర్విని యోగానికి వ్యతిరేకంగా అనేక ఇంజనీరింగ్ కళాశాలల్లో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి కళాశాలలో డ్రగ్స్ మహమ్మారిపై పోరాడి తోటి విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రత్యేక విద్యార్థి సంఘాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి మాట్లాడుతూ..డ్రగ్స్ అలవాటు చాలా దారుణమని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఎంతో మంది అధికారులు ఇతర విజయవంతమైన వ్యక్తులు తమ జీవితంలో ఏదైనా సాధించడానికి అనేక అడ్డంకులను ఎదుర్కొన్నారనే విషయాన్ని మొహంతి వివరించారు. మహంతి శిక్షణ సమయంలో వారి బ్యాచ్‌మేట్ అయిన ఆఫీసర్ మనోజ్ శర్మ యొక్క స్ఫూర్తిదాయకమైన విజయగాథ ఆధారంగా రూపొందించబడిన ఇటీవలి బాలీవుడ్ చిత్రం పన్నెండవ ఫెయిల్ గురించి ప్రస్తావించారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం, ఆరోగ్యకరమైన అలవాట్లను ఆచరించడం విజయాన్ని చేరుకోవడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎరిన్ ఫిషర్, యుఎస్ కాన్సులేట్ చీఫ్ ఇన్వెస్టిగేటర్, భోంగిరి డీసీపీ రాజేష్ చంద్ర, డీసీపీ మల్కాజిగిరి పద్మజ, డీసీపీ ఎస్ఓటీ గిరిధర్, ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్, ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ మహేశ్వరం సునీతారెడ్డి, డీసీపీ ఎస్ఓటీ మురళీధర్, ఏడీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ రెడ్డి, ఎండ్ నౌ ఫౌండర్ అనిల్ రాచమల్ల, ఆర్కేఎస్సీ కోశాధికారి గగన్ దీప్ కోహ్లి, ఇతర అధికారులు, పలు కళాశాలల విద్యార్థి, విద్యార్థులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన భేరి రామచందర్ యాదవ్, గోకుల్ శ్రీధర్ యాదవ్





శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (తరణం ప్రతినిధి):తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో నక్క వెంకట యాదవ్, నక్క యాదగిరి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్బీనగర్ లో ప్రతిభ పాటవ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులకు ఎస్ వి ఎస్ ఫంక్షన్ హాల్ హయత్ నగర్ లో బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ గోకుల్ శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బహుమతుల ప్రధానోత్సవం అనంతరం భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదువుకొని అన్ని విషయాలను అన్ని రంగాలలో పట్టు సాధించాలని ప్రతిప పాటవాలు కలిగి ఉండాలని దేశం గర్వించదగ్గ స్థాయిలోకి వెళ్లాలని అన్నారు. నక్క వెంకటమ్మ, నక్క యాదగిరి, స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ ని పాఠశాలలు దత్తత తీసుకోవడమే కాకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఇలాంటి పరీక్షలు విద్యార్థులను ప్రతిభను వెలికి తీసేందుకు ఉపయోగపడతాయని అన్నారు. నక్క శ్రీనివాస్ యాదవ్ ని చాలామంది ఆదర్శంగా తీసుకోవాలని పేద విద్యార్థులకు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ తన తల్లిదండ్రుల పేరు మీద భేరీ వెంకటమ్మ యాదవ్, వెంకటయ్య యాదవ్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా తన సొంత ఖర్చులతో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పేద విద్యార్థులకు తన వంతు సహాయం నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్, ఆట వస్తువులు ప్రతి సంవత్సరం అందజేస్తున్నానని అన్నారు. పెద్దలు ఇలా స్కూళ్ళను దత్తత తీసుకోవాలని రేపటి తరాల ప్రతిభ పాటవాలను ప్రపంచానికి తెలియజేసే బాధ్యత మనదని అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క ఉమేష్ యాదవ్, గడ్డం బాలకృష్ణ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొని పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# ఉత్తమ జర్నలిస్ట్ గా డి.జె.ఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్

## -డీ.జే.ఎఫ్ మీడియా చైర్మన్ మాసాని కృష్ణారెడ్డి




హైదరాబాద్ ఫిబ్రవరి 10 ( తరణం బ్యూరో)డీ.జే.ఫ్ నాలుగవ 4వ జాతీయ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఇతర రంగాల వారికి సైతం అవార్డులు అత్యంత ప్రతిష్టకమైన డీ.జే.ఎఫ్ మీడియా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును యూసఫ్ గూడాలో శనివారం నాడు అందించినట్లు డీ.జే.ఎఫ్ మీడియా చైర్మన్ మాసాని కృష్ణారెడ్డి ప్రకటనలో తెలిపారు.

ఉత్తమ జర్నలిస్ట్ గా డి.జె.ఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్ డీ.జే.ఫ్ మీడియా ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్ట్ గా ఎమ్మెల్సీ కోదండరాం చేతుల మీదుగా అందుకున్నారు.మెదక్ జిల్లా కు చెందిన విజయ్ కుమార్ జర్నలిస్టుగా జీవితాన్ని ప్రారంభించి బి టి.వి న్యూస్, ఎం టి.వి న్యూస్,జన చైతన్య టీ.వీ న్యూస్,న్యాయం దినపత్రిక, సర్కారు దినపత్రిక అనేక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మధ్యమాల ద్వారా అనేక కథనాల ద్వారా తక్కువ సమయంలోనే గొప్ప పేరుగాంచి పెద్దల పక్షాన జర్నలిస్టు పనిచేయాలని అది డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ద్వారానే సాధ్యమని నమ్మి డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో అంచెలంచెలుగా ఎదుగుతూ డి.జె.ఎఫ్ తెలంగాణ స్టేట్ మీడియా సెక్రెటరీ గా సేవలు కొనసాగిస్తూ జాతీయ అధ్యక్షులు సారధ్యంలో అనేక అక్రమాలపై పోరాటం చేస్తూ జర్నలిస్టుగా అక్రమాలను బయటకు తీస్తూ జర్నలిస్టు లకు ఆదర్శంగా నిలుస్తున్న విజయ్ కుమార్ డీ.జే.ఫ్ నాలుగవ 4వ జాతీయ వార్షికోత్సవ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందించినట్లు తెలిపారు. హైదరాబాదులోని యూసుఫ్ గూడా మొహమ్మద్ ఫంక్షన్ హాల్ లో రాజకీయ నాయకులు లతిమా ఫౌండేషన్ చైర్ పర్సన్, వీరించి ఆస్పత్రి అధినేత్ర మాధవిలత ఉదారత అదేవిధంగా వివిధ రంగాలకు చెందిన ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గత నాలుగు సంవత్సరాలుగా డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మీడియా ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రతి సంవత్సరం వివిధ రంగాలకు చెందిన వారిని ఉత్తమంగా ప్రకటిస్తూ వారి సేవలకు గుర్తింపు నిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ ఉద్యమంలో పాత్రికేయుల పాత్ర చాలా గొప్పది తొలి దశ.. మలిదశ.. తెలంగాణ ఉద్యమంలో పాత్రికేయుల పాత్ర చాలా గొప్పదని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కోదండరాం సభను ఉద్దేశించి మాట్లాడుతూ తొలిదశ తెలంగాణ ఉద్యమంలో అప్పటి ఆర్థిక పరిస్థితులకు తగ్గట్టుగా ఉన్నపాటి కొద్ది డబ్బుతో పత్రికలను పెట్టి నడిపిన విధానాన్ని వివరించారు. ప్రత్యామ్నాయంగా నేడు సోషల్ మీడియా ఒక వేదికగా తయారయింది అన్నారు. గత ప్రభుత్వాలు కార్పొరేటు పత్రికలకు అనుగుణంగా ఉండి చిన్న చిన్న పత్రికల పట్ల వివక్ష చూపించయన్నారు. చిన్న పత్రికలో పనిచేసే జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వ లేదన్నారు. నేడు పెద్ద పత్రికలు చాలా ఎదిగి పోయాయని ఆ కారణంగా చిన్న పత్రికలకు అడ్వైజర్మెంట్లు లేవని చిన్న పత్రికలకు రావలసిన రాయితీ రాలేదని దీంతో చిన్న పత్రికలు కునారిలుతున్నయన్నారు. పెద్ద పత్రికలలో కూడా తరతామ్యాలు వచ్చాయని మెయిన్ స్ట్రీమ్ రిపోర్టర్లు విడిపోయి అన్నారు. జర్నలిస్టుల మధ్య తర తామ్యాలను రూపుమాపడం మొదటి కర్తవ్యం అన్నారు. రెండవది అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, చిన్న పత్రికలకు కూడా అడ్వైజ్మెంట్లు ఇవ్వాలని, జర్నలిస్టులకు ఉచిత వైద్యం, విద్య ,అందాలని, మూడవది అందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని వివరించారు.జర్నలిస్టులకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాధించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డీ.జే.ఫ్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి ఇతర జాతీయ కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన మూడువేల పైగా మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బిరదవోలు గ్రామంలో 40 లక్షల తో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం ప్రారంభించిన..మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి





నెల్లూరు ఫిబ్రవరి10(తరణం బ్యూరో )కేవలం శంకుస్థాపనలతో ఆర్భాటాలు కాకుండా చెప్పిన ప్రతి ఒక్క పనిని ఆచరణలో చేసిచూపి ప్రారంభోత్సవాలు చేసే ప్రభుత్వం తమదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలం బిరదవోలు గ్రామంలో నూతన గ్రామ సచివాలయ భవనాన్ని, పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి కాకాణి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి కాకాణి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గ్రామ సీమల రూపు రేఖలు మార్చిన ఘన చరిత్ర తమ ప్రభుత్వ సొంతమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను రూపొందించి వివిధ రకాల ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే తీసుకువచ్చామన్నారు. రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూరుస్తూ, గ్రామంలోనే ఆర్ బి కే లను నిర్మించి, రైతుల వెతలను తొలగించామన్నారు. ఈ ఐదేళ్ళ కాలంలో కేవలం బిరదవోలు గ్రామానికి సంక్షేమ కార్యక్రమాల కోసం 19 కోట్ల 66 లక్షల రూపాయలు , అభివృద్ధి కార్యక్రమాల కోసం 8 కోట్ల రూపాయలు నిధులు కలిపి మొత్తం దాదాపు 30 కోట్ల రూపాయలు నిధులు బిరదవోలు గ్రామ సచివాలయ పరిధిలో వ్యయం చేశామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా చెప్పని పనులను కూడా చేసి చూపించామన్నారు. గ్రామాల్లో పలు రకాల భూ సమస్యలు పరిష్కరించి, అర్హత గల వారికి ఆయా భూములపై సర్వ హక్కులు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# సీతారాముల దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే లక్ష రూపాయలు విరాళం



రాజంపేట. ఫిబ్రవరి.10 (తరణం ప్రతినిధి)రాజంపేట మండలంలోని చవన వారి పల్లి గ్రామం లో లక్ష్మ పల్లి హరిజనవాడ గ్రామ ప్రజలు కోరిక మేరకు ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డిని శనివారం పార్టీ కార్యాలయంలో గ్రామస్తులందరూ కలిసి అడగడంతో శ్రీ సీతారాముల దేవాలయం నిర్మాణం కొరకు రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి సొంత నిధులతో (1,00,000)లక్ష రూపాయలు విరాళం అందించారు.అనంతరం రాజంపేట ఎమ్మెల్యే ని గ్రామస్తులందరూ కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ మేడా మల్లికార్జున్ రెడ్డి ఇలాంటి ఎన్నో మంచి పనులు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉ ంటున్నారని, మీలాంటి నాయకులందరూ మాకు కచ్చితంగా మళ్లీ మీరే రాజంపేట శాసనసభ్యులుగా రావాలని గ్రామస్తులంతా ఎమ్మెల్యే ని కోరారు.ఈ కార్యక్రమంలో పృథ్వీ రెడ్డి ,మందరం వేణుగోపాల్ రెడ్డి,లక్ష్మ పల్లి హరిజనవాడ గ్రామస్తులు దాసరి మహేష్, దాసరి హరి ప్రసాద్, దాసరి వాసు, నరసింహులు, దాసరి శ్రీరాములు, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి అరాచకాలపై లోకేష్ పూరించిన నాధమే శంఖారావం.

## మదనపల్లె నియోజకవర్గం టిడిపి ఇంచార్జి దొమ్మలపాటి రమేష్.

మదనపల్లె ఫిబ్రవరి 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :జగన్ రెడ్డి అరాచకాలపై లోకేష్ పూరించిన నాధమే శంఖారావమని మదనపల్లె నియోజకవర్గం టిడిపి ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ అన్నారు. శనివారం మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మదనపల్లి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు పెద్ద ఎత్తున ప్రజాఆదరణ లభించిందని, యువగళం పాదయాత్రలో పర్యటించిన నియోజక వర్గాలను మినహాయించి మిగిలిన నియోజక వర్గాలలో శంఖారావం పేరుతో పర్యటిస్తూ ప్రజలకు జగన్ రెడ్డి చేస్తున్న దౌర్జన్యాలను తెలియ జేస్తూ, ప్రజలకు భరోసా కల్పించేలా శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 40 నుండి 50 రోజుల్లో 120 నియోజక వర్గాలలో పర్యటించనున్నారు. ఒక్కో రోజు 3 నియోజక వర్గాలలో పర్యటిస్తూ ఆ నియోజకవర్గంలో ప్రజా సమస్యలను గుర్తిస్తూ , బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్క ఇంటికి చేరవేసేలా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె నియోజకవర్గ పరిశీలకులు గాలి చలపతి నాయుడు, పట్టణ



అధ్యక్షులు జోలేపాలెం భవాని ప్రసాద్, మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణ రెడ్డి, కత్తి లక్ష్మన్న, కొండ్రెడ్డి, బొమ్మిశెట్టి పురుషోత్తం, బావాజన్, చల్లా శ్రీనివాసులు, తులసీధర్ నాయుడు, ప్రభాకర్, రామాంజనేయులు, రవి, దొరస్వామి నాయుడు, దుర్గాప్రసాద్, దాదాపీర్, చుక్కా విజయ్, సుబ్రమణ్యం రెడ్డి, సికిందర్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతో నారాయణ సంస్థలపై దాడులు..



నెల్లూరు ఫిబ్రవరి 10(తరణం బ్యూరో )రాజకీయ కక్షతో నారాయణ సంస్థలపై అధికార పార్టీ తనిఖీలు చేయించడానికి ఖండిస్తున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలం కిరణ్ కుమార్ వెల్లడించారు.గూడూరు పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. రాజకీయ కక్షతో నెల్లూరులో నారాయణ సంస్థలపై డ్రగ్స్ మరియు రెవెన్యూ పోలీస్ అధికారులు వచ్చే తనిఖీల పేరుతో వారి క్యాంపు కార్యాలయం లోకి వెళ్లడం అమానుష చర్య అని అన్నారు. నారాయణ సతీమణిని గృహనిర్బంధం చేశారని ఇటువంటి వాటికి టిడిపి నాయకులు లేదా కార్యకర్తలు ఎవరు భయపడరని ఈ అరాచక పాలనకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో బిల్లు చెంచురామయ్య ,రహీం, శివకుమార్, వెంకటేశ్వరరాజు, రవీందర్ రెడ్డి, అల్లి భాష, సునీల్, నరసింహులు, ప్రణీత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి అరాచకాలను అంతమొందించేందుకే లోకేష్ శంఖారావం

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల

రాజంపేట.ఫిబ్రవరి.10 (తరణం ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అరాచకాలను అంత మొందించేందుకే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంకరావం కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు అన్నారు. శనివారం రాజంపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బత్యాల మాట్లాడుతూయాత్ర - 2 సినిమాకు టికెట్లు అమ్మాలని కలెక్టర్లకు ,ఎస్పీలకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం దారుణం అన్నారు.సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అరాచకాలను అంతమొందించేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రేపటి నుంచి శంఖారావం ప్రారంభిస్తున్నారని అన్నారు.ఈ శంఖారావం ఇచ్చాపురం నుంచి అనంతపురం వరకు కొనసాగుతూ యువగళం పాదయాత్రలో కవర్ చేయనటువంటి నియోజకవర్గాల్లో పర్యటించి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నటువంటి అరాచక, కిరాతక పైసాచాన్ని ప్రజలకు వివరిస్తూ శంఖారావం ఉండబోతుందన్నారు.అలనాడు కురుక్షేత్ర యుద్ధంలో శ్రీకృష్ణ పరమాత్ముడు పట్టిన శంఖారావమే ధర్మం గెలిచేదానికి అధర్మం ఓడిపోయేదానికి ఉపయోగపడిందని వివరించారు.ఈ రాష్ట్రంలో అభ్యర్థులను సైతం కొట్టే కాడికి వచ్చిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసీపీ ప్రభుత్వమేనని తెలిపారు. నిన్న కడపలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి , ఇన్చార్జి మాధవరెడ్డి లతో పాటు అతని కుటుంబసభ్యులు, పార్టీ క్యాడర్ మీద కత్తులు తీసుకొని వచ్చి దాడులు చేయడం,మొన్న



వైసీపీ ఎర్రదొంగలు కానిస్టేబుల్ గణేష్ ను వాహనంతో ఢీ కొట్టి చంపేయడం చూస్తుంటే. రాష్ట్రంలో పోలీసులకే భద్రత లేకుండా పోయిందన్నారు. పోలీసులకే భద్రత లేనప్పుడు ఇక ప్రజలకు ఏమి భద్రత ఉంటుందని దుయ్యపట్టారు.కానిస్టేబుల్ ను వాహనంతో ఢీ కొట్టి చంపినా ఇంకా కొంతమంది పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలకడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతులు ఏ విధంగా ఉ న్నాయో స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు.వైసిపి సిద్ధం అనే కార్యక్రమానికి కటౌ ట్లు బ్యానర్ల కోసం 800 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేశారని ఆరోపించారు. గతంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ అధికారుల ద్వారా కరోనా సమయంలో మద్యం అమ్మకాలు జరిపించి, ఇప్పుడు ప్రభుత్వ సొమ్ముతో యాత్ర-2 సినిమాను తీసి ఆ సినిమాను ప్రజలందరికీ చూపించాలని కలెక్టర్లు,ఎస్పీ లకు ప్రత్యేక సర్కులర్లు జారీ చేసి వారిని వేదించడం సిగ్గుచేటు అన్నారు.రెండు నెలలలో మా ప్రభుత్వం రాబోతుందని జగన్మోహన్ రెడ్డి తిన్నదంతా కక్కించి బెయిల్ మీద ఉన్న జైలు పక్షిని మళ్లీ జైలుకే పంపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు జనంలో జనసేన కరపత్రాలు



రాజంపేట.ఫిబ్రవరి.10 (తరణం ప్రతినిధి) అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలో గడపగడపకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జన0లో జనసేన కార్యక్రమం రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో శనివారం రాజంపేట మండల పరిధిలోని ఎన్టీఆర్ కాలని, కొమ్మివారిపల్లె, సున్నపురాళ్లపల్లె లలో జనసేన నాయకులు, జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేస్తూ గడపగడపకు కరపత్రాలను పంచడం జరుగుతుంది. జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాస్ ను ప్రజలకు చూపిస్తూ ప్రచారం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నాయకులు ప్రజలకు భరోసా ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హరి , సుబ్రహ్మణ్యం, కిష్టయ్య, అన్నమయ్య, రఘు, కళ్యాణ్, రమేష్, దినేష్, మునిరాజ్, గాజుల శ్రీహరి, వీరమహిళలు శివపార్వతి, మీనాక్షి, సుబ్బలక్ష్మి, లక్ష్మీ దేవి, రత్నమ్మ, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాలి

## .. గట్టిగా పనిచేయాలి
## -ఎలాంటి ఘటనలకు తావులేకుండా ఎన్నికలు జరిగేలా ప్రణాళికా బద్దంగా బందోబస్తు ఏర్పాటు చేయాలి
## -మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల పోలీస్ అధికారులకు, సిబ్బందికి కార్యాచరణ ప్రణాళికపై దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్

కడప ఫిబ్రవరి 10( తరణం క్రైమ్ రిపోర్టర్) రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులు, సిబ్బంది సర్వసన్నద్ధం కావాలని, ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి. సిద్దార్థ్ కౌశల్ ఆదేశించారు. వర్క్ షాప్ లో భాగంగా శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో




మైదుకూరు, బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గాల పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ క్రిటికల్(క్లిష్టతర / సమస్యా త్మక) పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదు తో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) లోసారి సుధాకర్, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, మైదుకూరు డి.ఎస్.పి ఎస్.ఆర్ వంశీధర్ గౌడ్, సి.ఐ లు, ఎస్.ఐ లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు, స్పెషల్ బ్రాంచ్, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికలకు సమాయత్తం

## -జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

## -వీసి ద్వారా కలెక్టర్లలతో సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా







కడప, ఫిబ్రవరి 10 (తరణం బ్యూరో): సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అంతా సమాయత్తం కావాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు .శనివారం రాజధాని అమరావతి నుంచి వీడియో కాన్ఫిరెన్సు ద్వారా... రాబోవు సాధారణ ఎన్నికల సన్నద్ధం,ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివిధ అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్)ముఖేష్ కుమార్ మీనా.. అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి.. కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్,నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ చంద్,డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్, డిప్యూటి కలెక్టర్ ప్రత్యూష లతో కలసి జిల్లా కలెక్టర్, వి.విజయ్ రామరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఈవో ముఖేష్ మీనా మాట్లాడుతూ.. ఫార్మ్స్ పెండెన్సీ, ఎపిక్ కార్డ్స్ జనరేషన్,పోలింగ్ స్టేషన్ల మౌలిక వసతులు, మాన్ పవర్ ,ట్రైనింగ్ ప్రోగ్రామ్స్,సెక్యూరిటీ అరేంజ్మెంట్స్ ,కమ్యూనికేషన్ ప్లాన్స్,పోలింగ్ అధికారులు,పోలింగ్ రూట్స్,వెహికల్ రిక్వైర్మెంట్స్,పోలీస్ ఫోర్స్ తదితర అంశాలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ ఎన్నికల ప్రక్రియకుసంబంధించిన కార్యాచరణపై.. దిశానిర్దేశం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని.. జిల్లాలో అన్ని నియోజకవర్గాల వారీగా గత సం జనవరి నుండి ఇప్పటివరకు 266019 ఎపిక్ కార్డులను జనరేషన్ చేయడం జరిగిందన్నారు.జిల్లాలోని మొత్తం 1941 పోలింగ్ స్టేషన్ల వద్ద ర్యాంపు, వీల్ చైర్స్, విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, వెబ్ క్యాసిటింగ్ చేయుటకు అవసరమైన విద్యుత్‌సౌకర్యాల వంటి మౌలిక వసతులు కల్పనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు .జిల్లా లోని అన్ని పోలింగ్ స్టేషన్లకు వెహికల్ ట్రాన్స్పోర్ట్ కన్నెక్టివిటీని పరిశీలించడం జరిగిందని తెలిపారు.ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఈ నెల కంప్లీట్ చేస్తామన్నారు. జిల్లాలో వున్న వల్నరబిలిటి,క్రిటికల్,పోలింగ్ స్టేషన్లలో పోలీస్ ఫోర్స్, వీడియోగ్రఫీ, మిక్రోబ్జర్వర్స్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అలాగే జిల్లాలో ఫారమ్ 6 ఫారమ్-7, ఫారమ్-8 పెండిన్సి ల పై, గ్రీవెన్స్ ల పరిష్కారాల పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ కు వివరించారు.విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. నిర్దేశిత లక్ష్యం మేరకు.. జిల్లాలో అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్ వద్ద మిక్రోబ్జర్వర్స్, ఆర్మ్డ్ ఫోర్స్ అధికారుల నియామాకాలను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పోలింగ్ స్టేషన్ల వద్ద వెబ్ కాస్టింగ్,మొబైల్ కనెక్టివిటీ వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబందిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఈఆర్వోలు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ,ప్రొద్దుటూరు,కమలాపురం,మధుసూధన్,శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశం,కౌసర బాను,చంద్ర మోహన్ ఎన్ఐసీ అధికారి విజయ్ కుమార్ సిపిఓ వెంకట్రావు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ ఎన్నికల సూపరిడెంట్,కంట్రోల్ రూమ్ సిబ్బంది,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాం

## -విలేకర్ల సమావేశంలో ఈఆర్వో, ఎస్డీసి చంద్ర మోహన్



కడప, ఫిబ్రవరి 10 (తరణం బ్యూరో) : నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పారదర్శకమైన, ఖచ్చితమైన స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించామని, ఇంకనూ ఏవైనా అభ్యంతరాలు అందితే ఎప్పటికప్పుడు సవరించడం జరుగుతోందని.. ఈఆర్వో, ఎస్డీసి చంద్ర మోహన్ పేర్కొన్నారు.శనివారం స్థానిక కమలాపురం నియోజకవర్గంలోని తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాపై, ఎన్నికల సన్నద్ధతకు చేపట్టిన చర్యలను వివరిస్తూ.. కమలాపురం ఈఆర్వో, ఎస్డీసి చంద్ర మోహన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత సంవత్సరం డిసెంబర్ 9వ తేదీన కటాఫ్ డేట్ గా నిర్ణయించి అప్పటిదాకా తమ దృష్టికి వచ్చిన పిర్యాదులను పరిశీలించిన అనంతరం ఈ ఏడాది జనవరి 22వ తేదీన ఓటర్ల తుది జాబితా ముసాయిదా విడుదల చేయడం జరిగిందన్నారు. కమలాపురం అసెంబ్లీ (130) నియోజకవర్గానికి సంబంధించి 249 పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు సమాచారం అందించడం జరిగిందన్నారు. ఈ తుది జాబితా (ఎలక్టోరల్ రోల్ ప్రత్యేక సవరణ 2024)లో 98,037 మంది పురుష ఓటర్లు, 1,02,151మంది మహిళల ఓటర్లు, 34 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి.. మొత్తం 2,00,222 మంది ఓటర్లుగా ఉ న్నారన్నారు. అలాగే నియోజకవర్గంలో 230 సర్వీసు ఓటర్లు, 2856 మంది దివ్యంగుల ఓటర్లు ఉన్నాయన్నారు. ఫైనల్ పబ్లికేషన్ 22-01-2024 ప్రచురణ ప్రకారం మొత్తం చేర్పులు జరిగిన ఓటర్లు 10,146 కాగా తొలగించిన ఓటర్లు 7,503 గా నమోదయ్యాయన్నారు.తుది జాబితా ప్రకటించిన అనంతరం కమలాపురం నియోజకవర్గానికి సంబంధించి 09.02.2024 వరకు.. ఫారం-6 (655), ఫారం -(0), ఫారం-7 (991), ఫారం-8 (642) మొత్తం 2288 ఫిర్యాదులు పెండింగ్ లో ఉ న్నాయన్నారు. వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తగిన ఆధారాలతో.. సంబంధిత ఫారంలో, ఆన్లైన్ ద్వారా అందే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కమలాపురం, చెన్నూరు, వల్లూరు, పెండ్లిమర్రి, సికే దిన్నె, వివన్ పల్లె తహసిల్దార్లు ఐ. సుబ్రహ్మణ్యం, ప్రకాష్ బాబు, అమర్నాథ్, చంద్రశేఖర్ వర్మ, భాగ్యలక్ష్మి, ఇ. అమర్ నాథ్, నియోజకవర్గ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# క్షుద్ర రాజకీయాలు ఓడించి వామపక్ష, ప్రజాపక్షాలను గెలిపించాలి

## -కేంద్రం ఐసిడిఎస్ కు 9 ఏండ్లుగా, రాష్ట్ర ప్రభుత్వం 4 ఏండ్లుగా నిధులు పెంచలేదు.

## -అంగన్వాడీల 42 రోజుల సమ్మెపై చట్టవిరుద్ధంగా "ఎస్మా"ను రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగించింది.

## -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్.




కడప , చిన్న చౌక్, ఫిబ్రవరి- 10-( తరణం విలేఖరి)- ఫిబ్రవరి 10వ తేదీ శనివారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) కడపజిల్లా కమిటీ కార్యదర్శి బి.లక్ష్మీదేవి అధ్యక్షతన రెండురోజుల శిక్షణా తరగతులనుద్దేశించి సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) జిల్లా

ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో అంగన్వాడీలు వారి న్యాయమైన, చట్టబద్ధమైన, జాతీయ లేబర్ కమిషన్ రికమండేషన్స్ అమలుచేయమని చెప్పినప్పటికి చేయకపోవడంతో వాటి సాధన కోసం, చట్టబద్ధమైన హక్కుల కోసం, నిరంకుశ ప్రభుత్వాలపై 42 రోజులు "సమ్మె" చేసి వారి సంఘ, సామాజిక, రాజకీయ చైతన్యాన్ని, ధైర్యాన్ని నిరూపించుకున్నారని వారిని ప్రశంసించారు. ప్రజల పన్నులతో దేశబడ్జెట్ ను, రాష్ట్ర బడ్జెట్ ను నింపుకొని దేశజనాభాలో సగభాగంగాఉన్న మహిళల సాధికారతకు, ఐసిడిఎస్ అంగన్వాడీల కనీసవేతనాలకు నిధులు కేటాయించకుండా దాటవేస్తూ ప్రజాధనాన్ని కుబేరులకు పంచి పెడుతూ ప్రజలను బిక్షగాళ్లుగా మారుస్తున్నారని వారు తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో క్షుద్రరాజకీయాలు చేస్తున్న రాజకీయపార్టీలను ఓడించి, వామపక్ష పార్టీలను, ప్రజాపక్షం నిలిచిన పార్టీలను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ (ఐసిడిఎస్) 29 రాష్ట్రాలలో, కేంద్రపాలిత ప్రాంతాలలో ఆరు సంవత్సరాలలోపు బాల, బాలికల మానసిక వికాసం, విద్యా, వైద్యం, గ్రామీణ దారిద్రరేఖ దిగువనఉన్న పేదపిల్లలకు మరియు గర్భం ధరించినప్పటినుండి ప్రసవం జరిగేవరకు యువతులకు సేవలందించే నర్సింగ్ మదర్లుగా అంగన్వాడీల 42 రోజుల సమ్మె కేంద్ర , రాష్ట్రప్రభుత్వాల మొండివైఖరిని ప్రజాక్షేత్రంలో ప్రశ్నించిన ఘనత అంగన్వాడీలదేనన్నారు. గతంలో ప్రభుత్వాలు ప్రీ స్కూల్స్ గా మార్చిన జీవోనెంబర్ 3211 కు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేశారని, అంగన్వాడీల ఇళ్ల స్థలాలకోసం జీవో 7 ను సాధించేవరకు పోరాడారని గుర్తుచేశారు. పౌర సమాజాన్ని దేశంలో, రాష్ట్రంలో చైతన్యంచేసిన ఉద్యమాలలో ప్రథమశ్రేణిలో అంగన్వాడీ ఉద్యమం ఉ oటుందన్నారు. నేడు దేశంలో, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న భౌతిక, ఆర్థిక సమస్యలను ప్రధాన అధికార పార్టీలు పట్టించుకోకుండా పక్కదారి పట్టించి, ప్రాధాన్యత లేని విషయాలపై ప్రజలను భ్రమలకుగురిచేసి, ఓట్లను నోట్లతో గెలవాలని ప్రయత్నిస్తున్నారని, ఇది దేశంలోని 90 కోట్ల ఓటర్లు వీరి క్షుద్రరాజకీయాలను తిప్పికొట్టడానికి గుర్తుపెట్టుకోవాలన్నారు. పాలక ప్రభుత్వాలు ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక ఉద్యమాల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ఉద్యమాలపై విరుచుకుపడి అణిచివేయడం ద్వారా అదే స్థాయిలో "ప్రతిఘటన" ప్రారంభమవుతుందని దాని పర్యావశానంగా ప్రతికూల ఫలితాలు చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి బి.మనోహర్, సిఐటియు కడప నగరకార్యదర్శి వెంకటసుబ్బయ్య, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.లక్ష్మి దేవి, అంజలీదేవి, జిల్లాలోని అన్నిప్రాజెక్టుల సెక్టార్లనుండి అంగన్వాడీ యూనియన్ నాయకులు హాజరయ్యారు.

# వైయస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపి. ఎంఎల్ఏ ఆర్టీసీ చైర్మెన్.



కమలాపురం, ఫిబ్రవరి 10(తరణం విలేఖరి) కమలాపురం నియోజకవర్గ0లోని వల్లూరు మండలం లో దాదాపు 25 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన వైయస్సార్ రైతు భరోసా కేంద్రాన్నిశనివారంప్రారంభించిన ఎంపి అవినాష్ రెడ్డి ఎమ్మెల్యే పి .రవీంద్రనాథ్ రెడ్డి ఆర్టీసీ చైర్మెన్ దుగ్గాయపల్లి మల్లికార్జున రెడ్డిఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉండాలనే ఉ ద్దేశంతోనే మన సీఎం జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో ఏర్పాటు చేసినారని దీని రైతులందరూ ఉపయోగించుకోవాలని అని అన్నారు ఎమ్మెల్యే పి .రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అభివృద్ధికి, ప్రజలు ఎక్కడ తిరిగి ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ స్వరాజ్యం జగనన్న పాలనలోనే సాధ్యమైందని అన్నారు. ఆర్టీసీ చైర్మన్ డి.మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టినటువంటి జగనన్నకు మనమందరము మద్దతు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులుమండలవైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఎంపి. ఎంఎల్ఏ ఆర్టీసీ చైర్మెన్.



కమలాపురం, ఫిబ్రవరి 10(తరణం విలేఖరి) కమలాపురం నియోజకవర్గంలోనివల్లూరు మండలం దుగ్గాయపల్లి గ్రామంలో 4 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని శనివారంప్రారంభించిన ఎంపి అవినాష్ రెడ్డి. ఆర్టీసీ చైర్మెన్ దుగ్గాయపల్లి మల్లికార్జున రెడ్డి ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి. మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# లక్ష్మీపార్వతి కి అభినందనలు!



గుంటూరు, జనవరి 10( తరణం ప్రతినిధి)ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రజాహితం.. జీవిత చరిత్రలు సమగ్ర పరిశీలన' అంశంపై పూర్వ అధ్యాపకురాలు మరియు ప్రస్తుత తెలుగు అకాడమీ చైర్ పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి ఇటీవల ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ డిగ్రీని పొందారు . ఈ సందర్భంగా శనివారం రోజు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు పెన్షనర్స్ అసోసియేషన్ ఆడిటోరియంలో "జీవిత సాఫల్య పురస్కారం అవార్డు" ఇచ్చి ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా లక్ష్మీ పార్వతి ని సీనియర్ పాత్రికేయులు నిమ్మ రాజు చలపతిరావు , పబ్బరాజు నాగేశ్వరావు, కె.వి.ఆర్.కె శర్మ , అభినందించారు.

# బిజెపి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికే పల్లెకు పోదాం.

## భాజపా నాయకులు భగవాన్, పచ్చిపాల వసంత కుమార్.

మదనపల్లె ఫిబ్రవరి 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :భరత ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికే పల్లెకు పోదాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మదనపల్లి అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, రూరల్ మండల అధ్యక్షులు పచ్చిపాల వసంత కుమార్ లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం మదనపల్లె రూరల్ మండలం, వేంపల్లి గ్రామంలో పల్లెకి పోదాం కార్యక్రమం కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంకల్పం వికసిత్ భారత్ దేశమే ప్రథమ స్ఫూర్తితో దేశ నిర్మాణం కోసం నిరంతరం శ్రమించాలన్న ఆలోచన ధోరణి ప్రతి భారతీయుడు మదిలో పాదుకుంటాదని, దేశానికి ఇప్పుడు ఇదే మోదీ గ్యారంటీ అన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ మోడీ ప్రభుత్వాన్ని మరొక్కసారి గెలిపించాలని, తద్వారా దేశ అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. అదే విధంగా గ్రామ సర్పంచ్ ఎంతో సంతోషంతో భవ్యమైన రామమందిర నిర్మాణం మరియు శ్రీబాలరాముని విగ్రహ ప్రతిష్ఠ పూర్తి చేసిన సందర్భంలో భారత ప్రధాని నరేంద్ర మోడీని అభినందిస్తూ అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.